

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

సోమవారం 23 జూన్ 2025 పేజీలు : 04


# గుత్తి కోటను పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి

- రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని కోరిన అనంత ఎంపి అంబికా లక్ష్మినారాయణ



మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న అనంతపురం ఎంపి అంబికా లక్ష్మినారాయణ



మంత్రికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాక్షలు తెలియజేస్తున్న అంబికా లక్ష్మినారాయణ

**అనంతపురం, జూన్ 22 ప్రభాతవార్త బ్యూరో**

గుత్తి కోటను పర్యటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని కోరిన అనంత ఎంపి అంబికా లక్ష్మినారాయణ కోరారు. ఆదివారం రాజమహేంద్రవరంలో రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్‌ని వారి కార్యాలయంలో అనంతపురం ఎంపి అంబికా లక్ష్మి నారాయణను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని చారిత్రాత్మక గుత్తి కోటను పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపి గుత్తి కోటను గురించి వివరించారు..గుత్తి కోటకు వైభవోపేతమైన చరిత్ర ఉందని, ఇది కేవలం ఆ ప్రాంతపు గర్వకారణమే కాకుండా, రాష్ట్ర పర్యాటక రంగాన్ని మరింత ఎదుగుదలకు నడిపించే ఒక గొప్ప సంపద అన్నారు. ఈ అభ్యర్థనపై మంత్రి సానుకూలంగా స్పందిస్తూ, త్వరలో గుత్తి కోటను స్వయంగా సందర్శించి, పీపీపీ మోడల్ (ప్రభుత్వ ప్రైవేట్ భాగస్వామ్యం), కేంద్ర లేదా రాష్ట్ర పర్యాటక శాఖల సహకారంతో ఈ కోటను అభివృద్ధి చేయడానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎంపి తెలిపారు. రాయలసీమ చరిత్రను భావితరాలకు పరిచయం చేసే ఈ ప్రయత్నానికి మద్దతుగా, మంత్రివర్యులు కందుల దుర్గేష్ చూపిన స్పందనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని ఎంపి అన్నారు. ఈ మేరకు పర్యాటక శాఖకు సహకారం అందించేందుకు నా పూర్తి స్థాయి సహకారం అందిస్తానని తెలియజేశారు.

# మధ్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చిన ఘనత జగన్‌దే..!

**- ప్రపంచ రికార్డు సాధించిన యోగాంధ్రపై విమర్శలు చేయడం సిగ్గు చేటు - మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్**

**కదిరి, జూన్ 22 ప్రభాతవార్త**

ప్రపంచ రికార్డు సాధించిన యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్మాణాత్మకంగా ఆలోచించాల్సిన ప్రతిపక్ష పార్టీ నాయకులు తత్రపాటుకు గురై విమర్శలు చేయచడం సిగ్గు చేటని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఎమ్మెల్యే తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రాన్ని గంజాయి మత్తులో ముంచి యువతను పెడదోవ పట్టించారన్నారు. రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్‌గా మార్చలన్న సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రిచంద్రబాబునాయుడు ఆలోచన చేసి రూ.75 కోట్లు ఖర్చు పెట్టి ప్రజలలో అవగాహన కల్పించి మంచి కార్యక్రమం చేపడితే వైసిపి నేత సజ్జల రామకృష్ణారెడ్డి విమర్శించడం సిగ్గు చేటు అన్నారు. నారాలోకేష్‌ను వ్యక్తిగతంగా అవహేళన చేసిన వైసిపి నేతల ప్రయత్నం సఫలీకృతం కాలేదన్నారు. విశాఖలో సాక్షాత్తు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ యోగాంధ్ర కార్యక్రమంలో నారాలోకేష్‌ను పొగడ్తలతో ముంచెత్తారన్నారు. పిఎం మోడీ పొగడ్తలతో నారాలోకేష్‌కు భవిష్యత్తు రాజకీయాలకు సూచిక అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద దొంగ అని ఆయన చుట్టూ ఉన్నవారు కూడా దొంగలే అన్నారు. రాష్ట్ర ఖజానాను దోపిడి చేసి మద్యం కుంభకోణంలో తాడేపల్లి ప్యాలెస్ మూలాలు కదులుతున్నాయని సాక్షాదారాలతో నిరూపితమయ్యాయన్నారు. త్వరలోనే జగన్ తన పార్టీని ప్యాకప్ చెప్పడం ఖాయమని ఇది వైసిపి నాయకులు గుర్తించుకోవాలన్నారు. సినిమా డైలాగులతో బెదిరించలేరని రాజకీయాల్లో విలువలతో బతకాలన్నారు. కన్నులు ఆర్పకుండా దేశ రాజకీయ చరిత్రలో అపద్దాలు చెప్పడంలో జగన్‌కు మించిన వ్యక్తి మరొకరు లేరని ఎమ్మెల్యే కందికుంట స్పష్టం చేశారు. సమావేశం కంటే ముందు యోగాంధ్ర కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

# వరుస వివాదాల్లో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం

- జర్నలిస్టులను రైలు పట్టాలపై పండబెడతానని గతంలో హెచ్చరిక
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ వారిని నామినేషన్ లు వేయనీనని ఎమ్మెల్యే గుమ్మనూరు హెచ్చరిక
- పార్టీ అధిష్టానవర్గం సీరియస్ - ఎమ్మెల్యే గుమ్మనూరు పై విరుచుకుపడ్డ వైసిపి నేతలు

**అనంతపురం, జూన్ 22, (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా గుంతకల్ శాసనసభ్యుడు, మాజీమంత్రి గుమ్మనూరు జయరాం వరుస వివాదాల్లో చిక్కుకుంటున్నాడు. సంచలనం కోసం నోటి దూలతో తనదైన శైలితో విమర్శలు చేస్తూ సమస్యలు కొని తెచ్చుకుంటున్నాడు. నేను చెప్పిందే వేదం నేను చేసేది శాసనం అనే రీతిలో ఎమ్మెల్యే ప్రవర్తిస్తున్నాడని సొంత పార్టీలో కూడా అభిప్రాయం వ్యక్తమౌతుంది. గతంలో స్థానిక జర్నలిస్టులపై విరుచుకుపడ్డాడు. ఇప్పుడే ఏమైనా ఉంటే అడగండి. నేను వెళ్ళిపోయిన తర్వాత నీ ఇష్టం వచ్చినట్లు వార్తలు రాస్తే రైలు పట్టాలపై పడుకోబెట్టాల్సి వస్తుందని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం జర్నలిస్టులపై హెచ్చరికలు చేశారు. ఈ సంఘటనపై అప్పుడు జర్నలిస్ట్ సంఘాలు మండిపడ్డాయి.. తాజాగా గుంతకల్లు నియోజకవర్గం గుత్తిలో స్థానిక సంస్థల ఎన్నికల కమిటీలపై చర్చించేందుకు జరిగిన సమావేశంలో కూడా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనదైన శైలిలో నియంతృత్వ ధోరణితో వైసీపీ వారిపై వ్యా ఖ్యలు చేయడం ప్రజాస్వామ్యవాదులు తప్పుపడుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి వారు ఎవరు నామినేషన్లు వేయరాదు. ఎన్నికల్లో నామినేషన్లు వేయకుండా టిడిపి జెండా కప్పుకొని పార్టీలో చేరాల్సిందే . అట్లు చేయకపోతే పోలీస్ కేసులు ఎదుర్కోవాల్సి వస్తుంది. మంత్రి నారా లోకేష్ ఏమైనా రెడ్ బుక్కు పక్కన పెడతారేమో గానీ గుంతకల్లు నియోజకవర్గంలో సరికొత్త రెడ్ బుక్కును ఓపెన్ చేస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం టిడిపి కార్యకర్తల సమావేశంలో హెచ్చరికలు చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎమ్మెల్యే వివాదాస్పద వ్యాఖ్యల వీడియోలు సోషల్ మీడియాలో చెక్కర్లు కొడుతున్నాయి. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం రాజకీయ ప్రస్థానాన్ని పరిశీలిస్తే కర్నూలు జిల్లా చిప్పగిరి నుంచి 2005లో జడ్పిటిసిగా ఎన్నికయ్యారు.. 2009లో ఆలూరు నుంచి ప్రజారాజ్యం తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2014లో ఆలూరు స్థానం నుంచి వైసీపీ తరపున ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2019లో తిరిగి అదే స్థానం నుంచి వైసీపీ తరుపున గెలుపొంది వైసీపీ ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా పనిచేశారు. 2022 ఏప్రిల్ లో రాష్ట్ర మంత్రివర్గం లో మార్పులు చేస్తే చాలామంది ఎమ్మెల్యేను పక్కన పెట్టినా ఈయనకు మళ్ళీ రాష్ట్ర పరిశ్రమ శాఖ మంత్రిగా వైసీపీ ప్రభుత్వం అవకాశం ఇచ్చింది. 2024 ఎన్నికలకు ముందు వివిధ పార్టీ సర్వేల ఆధారంగా ఆలూరు టికెట్ బదులు కర్నూల్లో లోక్సభ టికెట్ ఇవ్వాలని వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారు. వైసిపిలో తనకు ఆలూరు టికెట్ దక్కదని తెలుసుకున్న గుమ్మనూరు జయరాం ఎన్నికల సమయంలో టిడిపిలో చేరి గుంతకల్ టికెట్ తెచ్చుకొని అందర్నీ ఆశ్చర్యపరిచారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమి ఎన్నికల సునామీలో గుమ్మనూరు జయరాం గుంతకల్ నుంచి గెలుపొందారు. అయితే ప్రస్తుతం గుంతకల్లు ఎమ్మెల్యే, ఆయన సోదరుల వ్యవహార శైలి స్థానికంగా పలువురు టిడిపి కార్యకర్తలు, నాయకులకు కూడా మింగుడు పడటం లేదు.. తాజాగా గుంతకల్ ఎమ్మెల్యే గుమ్మలూరు జయరాం వ్యవహార శైలి, వివాదాస్పద వ్యాఖ్యలపై టిడిపి అధిష్టానం కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలియ వచ్చింది. ప్రజల్లో పార్టీకి చెడ్డ పేరు వచ్చే విధంగా వ్యవహరించవద్దని పార్టీ అధిష్టానం వర్గం తరఫున ఎమ్మెల్యే జయరాంకు క్లాస్ తీసుకున్నట్టు తెలిసింది.. ఇదిలా ఉండగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఇటీవల వైసీపీ వారిపై చేసిన వ్యాఖ్యలు పై అనంతపురం జిల్లా లో పలువురు వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ఖండిస్తూ ఎమ్మెల్యే వ్యవహరి శైలిని తప్పు పట్టారు. వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి, మాజీమంత్రి సాకే శైలజనాథ్, గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వై శివరామిరెడ్డి తదితరులు వేరువేరుగా ఎమ్మెల్యే గుమ్మనూరు వ్యాఖ్యలను ఖండించారు. ఇందులో భాగంగా గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు అనంత వార్నింగ్ వైఎస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలను బెదిరిస్తూ గుంతకల్లు టీడీపీ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం చేసిన వ్యాఖ్యలకు అనంత వెంకటరామిరెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. రెడ్ బుక్ ద్వారా హింసా రాజకీయాలు చేస్తానంటున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంపై సుమోటోగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.' అనంతపురం జిల్లాలో మేం చాలా మందిని చూశాం. పరిటాల రవి వంటి వాళ్ల దౌర్జన్యాలను చూశాం. అన్నీ తట్టుకున్నాం. ప్రజాస్వామ్య పద్ధతిలో వెళితే ప్రజలు తీర్పులు కూడా ఇచ్చారు. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం మాట్లాడిన మాటలేంటి? స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ నుంచి ఎవరూ పోటీ చేయకూడదు.. ఎన్నికలకు ముందే సరెండర్ కావాలి.. లేకపోతే తోలుతీస్తాం.. తాటతీస్తాం అంటారా? కర్నూలు జిల్లాలో నిన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా చేశారు. చివరకు అక్కడ తోక కట్ చేశారు. చంద్రబాబు దయాదాక్షిణ్యాలతో ఈ జిల్లాకు వచ్చావ్. అనంతపురం జిల్లా వాళ్లను తక్కువ అంచనా వేయద్దు. ఈ జిల్లాలో కూడా ప్రజలు నీ తోకకట్ చేసి సున్నం పెడతారు. చివరకు ఎక్కడా కాకుండాపోతావ్..! అని అనంత హెచ్చరించారు.' ఇటీవల ఈ ప్రభుత్వానికి అనుకూలంగా ఉండే ఓ సంస్థ సర్వే చేస్తే 53 మంది ఎమ్మెల్యేలు రెడ్‌జోన్‌లో ఉన్నట్లు వచ్చింది. అందులో నువ్వా (గుమ్మనూరు జయరాం) ఉన్నావ్..! నీ పరిస్థితి అది. గుంతకల్లు నియోజకవర్గం ప్రశాంతంగా ఉండేది. అనంతపురం జిల్లాకు ఇతర ప్రాంతాల నుంచి ఎంతో మంది వచ్చి స్థిరపడ్డారు. అలాంటి చోటికి అరాచక శక్తులు వచ్చారు. ఇటీవల జర్నలిస్టులను కూడా జయరాం బెదిరించారు. రైలు పట్టాలపై పడుకోబెడతారన్నావు.. నీ నోటికి అదుపు లేదా? గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాల్లో కుటుంబ సభ్యులను షాడో ఎమ్మెల్యేలుగా పెట్టావ్.. ఇసుక నుంచి అన్నింట్లో దోపిడీ చేస్తున్నావు. గుంతకల్లులో పేకాట, మట్కా విచ్చలవిడిగా సాగుతోంద్ధి అని వైసిపి జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గుంతకల్లు ఎమ్మెల్యే పై ఘాటుగా స్పందించారు.



# అనంతలో ఆర్డీటీకి అండగా క్రికెటర్ల భారీ ర్యాలీ

- కేంద్రం వెంటనే ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలి అని నేతల డిమాండ్






**అనంతపురం జూన్ 22 (ప్రభాతవార్త బ్యూరో)**

అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో ఉమ్మడి అనంతపురం జిల్లా క్రికెటర్ల ఆధ్వర్యంలో గత 55 సంవత్సరాలుగా అనంతపురం జిల్లాలో విశిష్ట సేవలు అందించిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ (ఆర్డిటి)కీ మద్దతుగా ఆదివారం పెద్ద ఎత్తున భారీ ర్యాలీని నిర్వహించారు. జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా అనంతపురం జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు ఆర్డిటి కోసం నగర వీధుల్లో కదం తొక్కారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి యువ క్రికెటర్లు అసోసియేషన్ సభ్యులు, మాజీ రంజీ క్రీడాకారులు, ప్రస్తుత రంజీ క్రీడాకారులు, మహిళా క్రికెటర్లు పెద్ద ఎత్తున పాల్గొని సేవ్ ఆర్డిటి అంటూ నినాదాలు చేస్తూ అనంతపురం నగరాన్ని హోరెత్తించారు. జిల్లా క్రికెటర్ల ర్యాలీ అనంతపురం నగరంలోని టవర్ క్లాక్ దగ్గర ప్రారంభమై కలెక్టర్ ఆఫీస్ దగ్గర ఉన్న విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వద్ద సభ అనంతరం ముగిసింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని ఆర్డిటికీ అన్ని విధాలుగా క్రికెటర్లందరు తోడుగా ఉంటామని వారి సేవలు జిల్లాలో కొనసాగాలని డిమాండ్ చేశారు . జిల్లా క్రికెట్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పగడాల మల్లికార్జున మాట్లాడుతూ జిల్లాలో గత 50 సంవత్సరాలు పైగా ఆర్డిటి అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసిందని ఇప్పుడు కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ఆర్డిటికీ అండగా ఉంటూ జిల్లాలో ఆర్డీటీ కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సభాధ్యక్షులు మచ్చా రామలింగారెడ్డి మాట్లాడుతూ కేంద్రం వెంటనే ఆర్డీటీ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ పునరుద్ధరణ చేయాలని ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీను విజయవంతం చేసినందుకు అందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోవు రోజుల్లో మరిన్ని ర్యాలీలు సీనియర్ క్రికెటర్లు నిర్వహిస్తారని ఆర్డిటి జిల్లాలో పని చేసేంతవరకు మా క్రికెటర్లు పోరాటం కొనసాగుతుందని జిల్లాలోని సీనియర్ క్రికెటర్లు అందరూ సహకరించాలనీ.ఆయన కోరారు. ఐపీఎల్ క్రీడాకారుడు విజయకుమార్ మాట్లాడుతూ ఆర్డిటిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం డిప్యూటీ మేయర్ కోగటం విజయభాస్కర్ రెడ్డి జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి భీమలింగారెడ్డి, నార్పల సత్యనారాయణ రెడ్డి, షాబుద్దీన్, ప్రసాద్ రెడ్డి, రంజి క్రికెటర్లు సురేష్ తదితరులు సభలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ అనుమతులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రికెటర్లు మాజీ సెక్రటరీ శ్రీనివాసులు, కమలాకర్ నాయుడు, సీతారామారావు రవీంద్రనాథ్ చంద్రమోహన్ రెడ్డి మాజీ రంజీ క్రికెటర్లు ఫయాజ్, షాషావలి, మురళి, సర్దార్, సాగర్, విజయ్ రాజు, దాదా కలందర్, సాదిక్ తదితర క్రికెటర్లు పాల్గొన్నారు. ర్యాలీ కి ముందు ప్రస్తుతం సీనియర్ ఆడుతున్న రంజి క్రికెటర్లు వినయ్ కుమార్, మచ్చా దత్త రెడ్డి, వీరారెడ్డి దీపక్ ర్యాలీ ముందు భాగంలో ఉంటూ ఫాదర్ ఫెర్రర్ విగ్రహం వరకు పాల్గొని యువ క్రికెటర్లకు స్ఫూర్తినింపారు .ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీ ఆదివారం ఉదయం క్లాక్ టవర్ దగ్గర గాంధీ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీని ప్రారంభించారు ఈ ర్యాలీ టవర్ క్లాక్ నుంచి ప్రారంభమైంది సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంగమేష్ సర్కిల్ కలెక్టర్ కార్యాలయం మీదుగా కలెక్టర్ కార్యాలయం విన్సెంట్ ఫెర్రర్ విగ్రహం వరకు కొనసాగింది .జిల్లా కార్యదర్శి భీమలింగారెడ్డి మాట్లాడుతూ అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఉన్న క్రికెటర్లతో ఆర్డీటీకి అండగా నిలుదాం ర్యాలీని నిర్వహించి ఆర్డీటీకి అండగా జిల్లాలోని క్రికెటర్లు నిల్వడం గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి బాబాదాదు మస్తాన్ శర్మస్ వాలి, నరేష్ మహిళా క్రికెటర్లు, రాధిక, లత, గౌసియా, ధనలక్ష్మి, మంజుల క్రికెట్ కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.




# సెక్టోరియల్స్ నియామకం వివాదాస్పదం...!

- గత ఏడాది ఆగస్టు 1న నోటిఫికేషన్ జారీ
- పది నెలల తర్వాత ఇద్దరు సెక్టోరియల్స్ నియామకం
- ఆటోమెటిక్‌గా ఆరు నెలల తర్వాత నోటిఫికేషన్ రద్దు
- ఇది అనంతపురం సమగ్రశిక్షలోని ప్రస్తుత పరిస్థితి




**అనంతపురం న్యూటౌన్, జూన్ 22 ప్రభాతవార్త**

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో ఇద్దరు సెక్టోరియల్స్ నియామకం వివాదాస్పదంగా మారింది. ఒక నోటిఫికేషన్ ఆరు నెలల తర్వాత ఆటోమేటిక్‌గా రద్దు అవుతుంది. అయితే పది నెలల క్రితం విడుదల చేసిన నోటిఫికేషన్‌లో ఇద్దరు సెక్టోరియల్స్ జాయిన్ కావడానికి విద్యాశాఖ అధికారులు ఆదేశాలు జారీ చేయడం గమనార్హం. అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో సెక్టోరియల్ పోస్టులు జిసి డివో, ఏఎమ్‌ఓ, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులు అసిస్టెంట్ ఏఎంఓ (జనరల్), అసిస్టెంట్ ఏఎంఓ (కన్నడ), అసిస్టెంట్ సిఎంఓ, అసిస్టెంట్ అలెస్కో, అసిస్టెంట్ ఐఈడి, ఏఎస్‌ఓ పోస్టులకు గత ఏడాది ఆగస్టు 1న జిల్లా కలెక్టర్ నోటిఫికేషన్ జారీ చేశారు. నెల తర్వాత దరఖాస్తులు, సర్టిఫికెట్లు పరిశీలన ప్రక్రియను నిర్వహించారు. ఆ నెల తర్వాత జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న ఆధ్వర్యంలో డీఈఓ, ఏపిసి, డైట్ ప్రిన్సిపాల్ కలిసి ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఇంటర్వ్యూలో ప్రతిభ ఆధారంగా అభ్యర్థులను ఎంపిక చేసి జాబితాను డీఈవో ద్వారా జిల్లా కలెక్టర్ సమగ్రశిక్ష ఎస్పిడికి పంపించారు. అలా ఈ ప్రక్రియ మూడు నెలలు పాటు కొనసాగింది.

**జనవరిలో నలుగురు నియామకం :**

అనంతపురం జిల్లా సమగ్రశిక్షలో కాళీ పోస్టులకు విడుదల చేసిన నోటిఫికేషన్‌లో దరఖాస్తు చేసుకొని, ఇంటర్వ్యూలకు హాజరైన అభ్యర్థులలో నలుగురు అభ్యర్థులను ఎంపిక చేసి నియమిస్తూ విద్యాశాఖ కమిషనర్, సమగ్రశిక్ష ఎస్పిడి ఉత్తర్వులను డీఈఓకు ఒక కవర్లో పంపించారు. అందులో ఏఎంఓగా ఆనంద భాస్కర్ రెడ్డి, అసిస్టెంట్ ఏఎంఓ (జనరల్)గా ఫణిరాజ్, జిసిడిఓగా కవిత, అసిస్టెంట్ అలెస్కో గా గురుముని కృష్ణ ఉన్నారు. అయితే ప్రజాప్రతినిధులు విద్యాశాఖ ఉన్నతాధికారులపై ఒత్తిడిచేసి ఆ నియామకాలను తాత్కాలికంగా నిలుపుదల చేయించారు. వీరి నియామకాన్ని రద్దు చేసి కొత్త నోటిఫికేషన్ ఇవ్వడానికి సమగ్ర శిక్ష ద్వారా జిల్లా కలెక్టర్‌కు ఫైలు పంపించమని ప్రస్తుత డీఈఓ తెలియజేయడంతో అప్పుడు వార్తలో కూడా ప్రత్యేక కథనం ప్రచురితమైంది.

**తనకు ఏఎస్‌ఓ పోస్ట్ వద్దని డీఈఓకు లెటర్ :**

సమగ్రశిక్ష సెక్టోరియల్ పోస్టులు భర్తీలో గందరగోళం కొనసాగుతుంది. ఇంటర్వ్యూ ద్వారా ఏఎమ్‌ఓ పోస్టుకు ఎంపికైన స్కూల్ అసిస్టెంట్ ఆనంద భాస్కర్ రెడ్డికి ఎంతకైనా ఉత్తర్వులు ఇవ్వకుండా, జాయినింగ్ కు ఉత్తర్వులు ఇవ్వకుండా కొందరు అడ్డుకోవడంతో అసంతృప్తితో తనకు ఏఎమ్‌ఓ పోస్ట్ వద్దని ఆయన స్వయంగా డీఈఓ కు లెటర్ రాసి ఇవ్వడం జరిగింది. అంతేకాకుండా అసిస్టెంట్ అలెస్కోగా ఎన్నికైన స్కూల్ అసిస్టెంట్ గురువుని కృష్ణకు హెచ్ఎంగా పదోన్నతిపై వెళ్లారు.

**ఇద్దరు సెక్టోరియల్స్ నియామకం వివాదాస్పదం :**

సెక్టోరియల్ పోస్టులకు ఎంపికైన నలుగురిలో ఒకరు తనుకు పోస్ట్ వద్దని, మరొకరు హెచ్ఎంగా పదోన్నతపై వెళ్లారు. మిగిలిన ఇద్దరులో జిసిడిఓగా కవిత, అసిస్టెంట్ ఏఎంఓ (జనరల్)గా జాయిన్ కావడానికి జిల్లా జిల్లా కలెక్టర్ పేరుతో విద్యాశాఖ అధికారి ఎం.ప్రసాద్ బాబు తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఉత్తర్ల ద్వారా వీరిద్దరూ సోమవారము సమగ్రశిక్షలో జాయిన్ కానున్నారు. ఒక నోటిఫికేషన్ ఆరు నెలలు దాటితే ఆటోమెటిక్ గా రద్దు అవుతుంది. అలాంటప్పుడు ఇద్దరు జాయిన్ కావడానికి జిల్లా కలెక్టర్ పేరుతో జిల్లా విద్యాశాఖ అధికారి అనుమతి ఇవ్వడం వివాదాస్పదంగా మారింది. అయితే ఆ ఇద్దరు సోమవారం జాయిన్ అవుతారా..? లేదా..? అన్నది ఉత్కంఠంగా మారింది.

# నాణ్యమైన విత్తనాలను సేకరించడమే ఎన్ఎంఈవో ఆయిల్స్ సీడ్స్ పథకం లక్ష్యం

**- రైతులకు ఉచితంగా వేరుశెనగ విత్తనం పంపిణీలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ**



కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరమ్మ



రైతులకు ఉచితంగా వేరుశెనగ విత్తనకాయల బస్తాలు అందిస్తున్న దృశ్యం

**ఉరవకొండ, జూన్ 22 ప్రభాతవార్త**

నూనె గింజలు, నూనె ఉత్పత్తిని పెంచేందుకై నాణ్యమైన విత్తనాలను సేకరించాలన్నదే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం (ఎన్ఎంఈవో-ఆయిల్ సీడ్స్) లక్ష్యమని వ్యవసాయశాఖ జిల్లా వ్యవసాయాధికారి ఉమా మహేశ్వరమ్మ అన్నారు. మండల పరిధిలోని చిన్న ముష్టూ రు గ్రామ సమీపంలోగల లక్ష్మినరసింహస్వామి వేర్‌హౌస్‌లో ఆదివారం జాతీయ నూనె గింజల ఉత్పత్తి పథకం కింద రైతులకు ఉచితంగా విశిష్ట రకం వేరుశెనగ విత్తనకాయల పంపిణీ కార్యక్రమం రాయలసీమ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో జరు గగా ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉరవ కొండ మండ లంలో ని మూలగిరిపల్లి గ్రామానికి చెందిన 100 మంది రైతు లకు 100 క్వింటాళ్ళు, వజ్రకరూరు మండలంలోని వెంక టాంపల్లి, కణేక ల్లుకు చెందిన మరో 100 మంది రైతులకు చెరో 50 క్విం టాళ్ల చొప్పున విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వ రమ్మ మాట్లాడుతూ రైతులు ఉచితంగా పొందిన విత్తనకా యలను పంటను పండించి తిరిగి జాతీయ నూనె గింజల విత్తన ఉత్పత్తి పథకం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన రాయలసీమ రైతు ఉత్పత్తిదారుల సంఘానికే విక్రయించాల్సి ఉంటుందని మార్కెట్ రేటు కంటే క్వింటాళ్‌కు 200 రూపాయలు ధర ఎక్కువగా చెల్లి స్తారన్నారు. రైతులు పంట పెట్టిన రోజు నుండి పంట కోతల వరకు వ్యవసా యాధికారులు పంటను వారానికి ఒకరోజు సందర్శించి పంట స్థితిగతులను తెలుసుకొని అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. నాణ్యమైన నూనె గింజలను, నూనెను దేశీయంగా ఉత్పత్తి చేయాలన్న ఉద్దేశంలో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రామకృష్ణుడు, టీడీపీ నాయకులు ఎన్.విజయ భాస్కర్, మోపిడి గోవిందు, లాయర్ శీనప్ప, రాయలసీమ రైతు ఉత్పత్తి దారుల సం ఘం బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, సీఈవో నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యం : మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, జూన్ 22 ప్రభాతవార్త**

రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ప్రజాసమస్యలను తెలుసుకుని వాటిని తక్షణమే పరిష్కరించడమే లక్ష్యమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయంలో సత్యస్పందన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు, పార్టీ కార్యకర్తలు, వివిధ సంఘాల ప్రతినిదులు నేరుగా మంత్రిని కలిసి వారి సమస్యలను అర్జీల ద్వారా తెలియజేశారు. అర్జీలను పరిశీలించి వాటిని పరిష్కరించేందుకు అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి సహాయ నిది కింద రెండు కుటుంబాలకు రూ.2.45 లక్షలు విలువ చేసే చెక్కులను అందజేశారు. అదే విధం గా పట్టణానికి చెందిన జె.గోపీ చందన రాయల సీమ జోన్ అండర్15 క్రికెట్ జట్టుకు ఎంపికైన సందర్భంగా మంత్రిసత్యకుమాఆర్ క్రీడాకారిణిని అబినందించారు.



చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి సత్యకుమార్‌యాదవ్

అంతర్ రాష్ట్ర మోసగాడు అరెస్టు 4 >>

## గో మాంసం తరలిస్తున్న
# ఎనిమిది మంది అరెస్ట్

-6000 కేజీల మాంసం, వాహనాలు స్వాధీనం



స్వాధీనం చేసుకున్న వాహనాలు

**హిందూపురం టౌన్ జూన్ 22 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణం నుండి బెంగళూరుకు అక్రమంగా గోమాంసం తరలిస్తున్న ఎనిమిది మందిని ఆదివారం హిందూపురం అప్గ్రేడ్ పోలీసులు అరెస్టు చేశారు. హిందూపురం పట్టణం నుండి వాహనాలలో 6000 కేజీలు గోమాంసం తరలిస్తుండగా హిందూపురం అప్గ్రేడ్ సిఐ ఆంజనేయులు సిబ్బంది సంతేబిదనూరు గేటు వద్ద తనిఖీలు నిర్వహించి ఐదు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఇందులో అక్రమంగా గోమాంసం తరలిస్తున్న ఎనిమిది మంది వ్యక్తులను అరెస్టు చేసినట్లు సిఐ ఆంజనేయులు తెలిపారు. హిందూపురం నుండి బెంగళూరుకు తరచు గోమాంసాన్ని తరలించడం వ్యాపారంగా మార్చుకొని నిత్యం గోమాంసాన్ని తరలించినట్లు సమాచారం.

## మండల ఎమ్మార్పీఎస్ నూతన అధ్యక్షుడిగా శివకుమార్



నూతన ఎమ్మార్పీఎస్ కమిటీ సభ్యులకు సన్మానం దృశ్యం

**అమరాపురం జూన్ 22 ప్రభాతవార్త**

రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రుద్రపోగు సురేష్ ఆదేశాల మేరకు అమరాపురం మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని సత్య సాయి జిల్లా అధ్యక్షులు నరసింహులు, తాలూకా అధ్యక్షులు గంగాధర్, తాలూకా ప్రధాన కార్యదర్శి నాగరాజు ఆధ్వర్యంలో ఎంపిక చేశారు. అమరాపురం మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు గా శివకుమార్, ఉపాధ్యక్షులుగా మంజునాథ్, గౌరవ అధ్యక్షులుగా దేవరాజు, ప్రధాన కార్యదర్శిగా ముద్దరాజు, సలహాదారులుగా నరసింహామూర్తి, నవీన్, నాగరాజు, నరసింహామూర్తి, కుమార్, నరసింహా మూర్తి, దేవరాజు, కార్యదర్శిగా మల్లేష్, సహాయకకార్యదర్శులుగా రాజేష్, సురేష్‌లు, కోశాధికారిగా నాగరాజు, కార్యవర్గసభ్యులుగా రఘు,మహంతేష్, వెంకటేష్, మంజునాథ్, మనోహర్, నగేష్, బీటి. నాగరాజు, తిప్పేస్వామి, వీరేష్, మంజు, ధనుంజయ, తిమ్మప్ప, ప్రభాకర్, శివలింగ తదితరులు ఎంపికైనట్లు జిల్లా మరియు తాలూకా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు తెలిపారు.

## మృత్యువుతో పోరాడుతున్న బాధితుడికి దాతలు సహకారం



బాధితుడికి చేయూతనందించిన గ్రామ యువకులు

**అమరాపురం జూన్ 22 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మద్దనకుంట గ్రామానికి చెందిన హనుమంతరాయప్ప, భార్య శాంతమ్మ లు కర్ణాటక సరిహద్దులో ఉన్న లక్కనపల్లి గేటు వద్ద ద్విచక్ర వాహనంలో వస్తూ రోడ్డు ప్రమాదం గత మూడు రోజుల క్రితం చోటు చేసుకోవడం విధితమే. రోడ్డు ప్రమాదంలో ఇరువురు తీవ్ర గాయాల పాలైన తక్షణం బెంగళూరు ఆసుపత్రికి తరలించగా భార్య చికిత్స పొందుతు మృతి చెందింది. హనుమంతరాయప్ప తీవ్ర గాయాల పాలై బెంగళూరులో చికిత్స పొందుతుండగా బి ఎల్ ఆర్ బ్రిక్స్ యజమాని వీర క్యాతరాయప్ప బి ఎల్ ఆర్ వాట్సప్ గ్రూప్ ద్వారా దాతలు ముందుకు వచ్చి ఆ కుటుంబానికి ఆసుపత్రి ఖర్చులకు సహకరించాలని కోరగా గ్రామ యువకుల నుండి విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా వీరక్యాతరాయప్ప మరియు దాతల సహకారంతో 1.5 లక్షల రూపాయల విరాళాన్ని బెంగళూరులోని విక్టోరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితునికి బి ఎల్ అర్ బ్రిక్స్ యజమాని వీరక్యాతరాయప్ప మరియు గ్రామ యువకులు నగదును అందజేశారు. ఈ సందర్భంగా బి ఎల్ ఆర్ బ్రిక్స్ యజమాని మాట్లాడుతూ సేవచేసే గుణాన్ని ప్రతి ఒక్కరు అలవరుచుకోవాలని, కష్టాల్లో వున్న తోటిమనిషికి సేవచేయడమే నిజమైన దయాగుణమన్నారు. బెంగళూరులో బాధితులని పరామర్శించిన వారిలో ఆర్ఎంసి కళాశాల ప్రిన్సిపాల్ మంజునాథ్, జెసిబి శివలింగప్ప, జెసిబి నాగరాజు, మద్దనకుంట శివుయాదవ్, హరీష్ ,మంజు తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకి సంఘం పెనుకొండ నియోజకవర్గం అధ్యక్షునిగా అన్నపూర్ణ ఆదినారాయణ



ఆదినారాయణ (ఫైల్‌ఫోటో)

**గోరంట్ల, జూన్ 22 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షునిగా గోరంట్ల పట్టణానికి చెందిన అన్నపూర్ణ హోటల్ ఈతమాను ఆదినారాయణను రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికొని ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆదివారం మీడియాకు తెలిపారు, ఈ సందర్భంగా వాల్మీకి సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు ఆదేశాల మేరకు వాల్మీకి సంఘం బలోపేతానికి కృషి చేస్తానని, వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ, విద్యా, వైద్యం, ఉపాధి, రాజకీయ ఆర్థిక సామాజిక సాంస్కృతిక రంగాల్లో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని, వాల్మీకుల సమస్యలపై అధికారులు, ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తెలిపారు. అదేవిధంగా పెనుకొండ నియోజకవర్గం వాల్మీకి సంఘం అధ్యక్షునిగా నియమించడం పట్ల రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులకు, జిల్లా కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి కార్యకర్త మండల అధ్యక్షుడనే భావనతో పనిచేయాలి

- టిడిపి మండల కన్వీనర్ అభిలాష్



టిడిపి మండల కన్వీనర్ అభిలాష్‌ను సన్మానిస్తున్న దృశ్యం

**లేపాక్షి, జూన్ 22 ప్రభాతవార్త**

ప్రతి కార్యకర్త మండల అధ్యక్షుడనే భావనతో పనిచేయాలని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ వెంకటాపురం అభిలాష్ పేర్కొన్నారు. హిందూపురం ఎమ్మెల్యే పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ ఆదేశాలు మేరకు ఆదివారం ఆయన కల్లూరు పంచాయతీ మల్లిరెడ్డిపల్లిలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అభిలాష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ నియోజకవర్గానికి ఎనలేని సేవలు అందిస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి ఎంతో దోహదపడుతున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క నాయకుడు, కార్యకర్త కృషి చేయాలన్నారు. లేపాక్షి మండలంలో ప్రతి కార్యకర్త మండల అధ్యక్షుడనే భావనతో పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా త్వరలో మండల, అనుబంధ కమిటీల ఎన్నికలు జరగనున్నాయని, హిందూపురం పార్టీ కార్యాలయం నుండి త్వరలో తేదీలు ప్రకటించడం జరుగుతుందన్నారు. పార్టీలో క్రియాశీలకంగా పనిచేసిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు కల్పిస్తూ పార్టీ కమిటీల్లో అవకాశాలు కల్పించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండల కన్వీనర్ అభిలాష్‌ను శాలువాలు పూల మాలలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు నరసింహులు, నరసింహ మూర్తి, మాజీ ఎంపిటిసి నరసింహప్ప, చిన్నప్ప, చౌడప్ప, ముద్దప్ప, లక్ష్మినారాయణ, నరసింహప్ప, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు నాడు తన ప్యాకెట్ మనీని ఇండియన్ ఆర్మీకి చిన్నారి ధీరజ్ విరాళం

-ఆదర్శంగా గంధం ధీరజ్



మొక్కలు నాటుతున్న దృశ్యం

**గోరంట్ల, జూన్ 22 ప్రభాతవార్త**

తనకు పాకెట్ మనీగా తల్లిదండ్రులు ఇచ్చిన దానిలో కొంత మొత్తాన్ని పొదుపు చేసుకుని ఆ మొత్తాన్ని ఆదివారం తన జన్మదినం సందర్భంగా ఏఎన్‌కె డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కె.లక్ష్మినారాయణ, ఎస్ఏపియస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.సూర్యనారాయణల సమక్షంలో తన వద్ద కిడ్డీ బ్యాంకులో వున్న నగదును లెక్కించి అందులో వున్న 3600 రూపాయలను నేషనల్ డిఫెన్స్ ఫండ్‌కి బదిలీ చేశారు. అలాగే కళాశాల ప్రాంగణంలో మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో హిస్టరీ లెక్చరర్ రామాంజనేయులు, ఉపాధ్యాయులు దామోదర్‌రెడ్డి, గంధం శ్రీధర్‌లు పాల్గొన్నారు.



ప్యాకెట్ మనీని ఆర్మీకి విరాళం అందచేస్తున్న దృశ్యం

**గంధం ధీరజ్ ఒక యువ ఆవిష్కర్త :**

14 సంవత్సరాల వయసున్న గంధం ధీరజ్ అందరి విద్యార్థుల్లాగా పాఠశాలకు వెళ్ళడు. ఇంటి వద్దనే సొంతంగా చదువుకుంటూ తనకెంతో ఇష్టమైన కోడింగ్, యాప్ డెవలప్‌మెంట్, కొత్త కొత్త ఇన్నోవేషన్స్ మీద దృష్టి పెడుతూ ఇప్పటికే వాటిపై పూర్తి నైపుణ్యం సాధించాడు. ఇప్పటికే కోడింగ్‌లో 3 సంవత్సరాల అనుభవం కలిగి వున్నాడు. మరో రెండేళ్లలో సొంత స్టార్ట్ అప్ మొదలు పెట్టడమే లక్ష్యంగా తన నైపుణ్యాలను మెరుగుపరుచుకుంటూ పూర్తి స్థాయిలో కోడింగ్ మీదే దృష్టి పెడుతున్నాడు. ఇంత చిన్న వయసులోనే ఒక వైపు తన జన్మదినం సందర్భంగా ప్రతి సంవత్సరం మొక్కలు నాటుతూ ప్రకృతిపై తనకున్న ప్రేమను చాటుకోవడంతో పాటు ఇప్పటికే పలు మార్లు విరాళాలు సైతం అందించడం తనకున్న దేశభక్తిని సైతం తెలియచేస్తోంది.

## వాటర్ ప్లాంట్ నిర్మాణానికి భూమి పూజ



వాటర్ ప్లాంట్ పనులు చేపడుతున్న దృశ్యం

**కంబదూరు, జూన్ 22, ప్రభాత వార్త**

కంబదూరు మండలం చెన్నంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మినరల్ వాటర్ ప్లాంట్ నిర్మాణానికి ఆదివారం స్థానిక సర్పంచ్ కోక ముత్యాలమ్మ ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు . సర్పంచ్ మాట్లాడుతూ ఎస్సీ కాలనీకి మినరల్ వాటర్ ఇవ్వాలని ఉద్దేశంతో ప్లాంట్ నిర్మాణ పనులు చేపడుతున్నామన్నారు. త్వరలోనే నిర్మాణ పనులు పూర్తి చేసి కాలనీవాసులకు నీటిని అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ బాలప్ప ,పార్లమెంటు కార్యదర్శి బాబయ్య,లక్ష్మయ్య,వెంకటేష్, ఆంజనేయులు,గంటా రామాంజనేయులు,గంటా అశోక్,నరసింహులు,గణేష్, ,గోవిందు, వికాస్,బాబాజాన్,నవీన్ పెద్దరికం,గంగాధర్,గణేష్,గిరీశ,రమేష్, చెతన్య, దినేష్ తదితరులు పాల్గొన్నారు

## వసతి గృహంలో 70 సీట్లు ఖాళీ

విద్యార్థులు నేటి నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు

**కంబదూరు, జూన్ 22, ప్రభాతవార్త**

కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఉన్న సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం నందు 70 సీట్లు ఖాళీగా ఉన్నట్లు వసతి గృహం సంక్షేమ శాఖ అధికారి నాగరాజు ఒక ప్రకటనలో ఆదివారం మీడియాకు తెలిపారు. ఐదవ తరగతి నుంచి పదవ తరగతి వరకు చదువుకుంటున్న కంబదూరు మండలంలోని ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ విద్యార్థులకు నేటి నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. కావున విద్యార్థులు విషయాన్నీ గమనించి కంబదూరు లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అడ్మిషన్ పొంది తరువాత హాస్టల్ సీటు కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. హాస్టల్లో చేరిన విద్యార్థులకు ఉచిత భోజనం, వసతి ,ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు. హాస్టల్ సీటు కోసం దరఖాస్తు చేసుకోదలచిన విద్యార్థులు 9493344463 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.



## అతని సేవలు స్లాగనీయం

- నిజాయితీగా పని చేసి మండల అభివృద్ధికి పాటుపడ్డారు
- కన్వీనర్ కుమారస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న కన్వీనర్, ఏపిఓ శివన్న



బదిలీ అయిన ఏపిఓ, టిఎలను సన్మానిస్తున్న దృశ్యం

**అగళి, జూన్ 22 ప్రభాతవార్త**

అగళి మండలంలో సుదీర్ఘకాలం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో ఏపిఓగా పని చేసిన శివన్న ఇటీవల బదిలీపై గుడిబండ మండలానికి వెళ్లారు. అదే విధంగా ఈసి శ్రీధర్, టిఎలు వెంకటప్ప, ఈరన్నలు మండలంలో పని చేసి బదిలీపై వెళ్లారు. బదిలీ అయిన వారికి సిబ్బందితోపాటు నాయకులు ఘనంగా వారిని సన్మానించారు. ఈ సందర్భంగా కన్వీనర్ కుమారస్వామి, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఏపిఓ శివన్న నిజాయితీ పరుడిగా ఉండి, మండల అభివృద్ధికి సేవలు అందించారని, ఎంతో సౌమ్యునిగా ఉంటూ పేరు తెచ్చుకున్నారని, ఉపాధిహామీ పథకంలో అంత న ఇజాయితీగా పని చేయడం అతనికే సాధ్యమైందని, అతనిని ఆదర్శంగా తీసుకుని మ ఇగతా వారు పని చేయాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో నాయకుల సహకారంతో గ్రామాల అభజవృద్ధికి కృషి చేయాలన్నారు. బదిలీ అయిన ఏపిఓ శివన్న మాట్లాడుతూ.. ఉపాధిహామీ పథకం పేదలకు ఒక వరమని దీనిని సద్వినియోగం చేసుకుంటే ఉపాధితోపాటు పల్లెలు ప్రగతి వైపు పయనిస్తాయన్నారు. గత ఆరేళ్లుగా అగళి మండలంలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో అందరు బాగా సహకరించారని, ఈ సహకారం ముమ్ముందు కొనసాగాలని కోరారు. ఉపాధిహామీ వల్ల కేవలం మట్టి పనులే కాకుండా శాశ్వత పనులను చేసుకోవచ్చన్నారు. సిమెంట్ రోడ్లు, అంగన్‌వాడీ సెంటర్లు, స్కూళ్లకు ప్రహరీగోడలు లాంటివి కూడా చేసుకుని అభివృద్ధి చెందవచ్చన్నారు. అగళి మండలంలో ఉపాధిహామీ పథకంలో మంచి సేవలు అందించారని వారి సేవలు స్లాగనీయమని ఏపిఓ మంజునాథ్ అన్నారు. బదిలీ అయిన ఏపిఓ శివన్నతోపాటు ఈసి శ్రీధర్, సిఐ వెంకటప్ప, ఈరన్నలను కన్వీనర్‌కుమారస్వామి, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు శ్రీనివా, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శివరాములు, మాజీ ఎంపిపి బసవరాజు, క్లస్టర్ ఇన్‌చార్జ్ శివకుమార్, గురునాథ్, ఏపిఓ మంజునాథ్, సర్పంచు లక్ష్మమ్మ లింగరాజు, సర్పంచు లక్ష్మమ్మ హనుమంతరాయప్ప, నరసింహామూర్తి, జయప్ప, మండల ఉపాధ్యక్షులు గాయత్రి హేమంత్, రఘు, టిఏలు గిరి, రమేష్, ఫీల్డ్ అసిస్టెంట్ల బృందం, రంగప్ప, మల్లిక తదితరులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



నృత్యాలు ప్రదర్శిస్తున్న చిన్నారులు

**పుట్టపర్తి టౌన్, జూన్ 22, ప్రభాతవార్త**

పట్టణంలోని స్థానిక శిల్పారామం లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఆదివారం శిల్పారామంలో శ్రీమతి రేణుక ప్రభాకర్ హైదరాబాదు కు చెందిన కళాకారుల బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు ప్రదర్శించారు. అన్నమయ్య కీర్తనలకు లయబద్ధంగా నాట్యం చేశారు. వారాంతపు సెలవు ఆదివారం పట్టణ ప్రజలు, పరిసర గ్రామాల ప్రజల కోసం ఈ ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు శిల్పారామం ఏవో ఖాదర్ వలీ తెలిపారు. గురువు రేణుక ప్రభాకర్ శిష్యుడు ప్రణతి, దేవిక, వేదిక, రితిక, సహస్ర మేఘన, దీక్షిత, శ్రావ్య, బిందు, భార్గవి తదితరులు వివిధ కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. చిన్నారులు చేసిన నృత్యాలు చూపరులను అలరించాయి.

## సత్యసాయి జిల్లా కురుబ సంఘం యువజన విభాగంలో మండలానికి అధిక ప్రాధాన్యత





గొంగటి రమేష్, చిన్న పార్థసారథి, కొత్త నాగభూషణం

**తాడిమర్రి జూన్ 22 (ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి జిల్లా కురుబ సంఘం యువజన విభాగంలో తాడిమర్రి మండలానికి తగిన ప్రాధాన్యత లభించింది. ఆదివారం జిల్లా కేంద్రంలోని పుట్టపర్తిలో రాష్ట్ర అధ్యక్షులు జబ్బుల శ్రీనివాసులు, యువజన అధ్యక్షులు పాలెం కాటమయ్య, సత్య సాయి జిల్లా యువజన అధ్యక్షుడు గిరక అనిల్ కుమార్ ల ఆధ్వర్యంలో జిల్లా యువజన విభాగాన్ని ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శిగా గొంగటి రమేష్, ఉపాధ్యక్షులుగా బ్యాల్ల పార్థసారథి, కార్యదర్శిగా కొత్త నాగభూషణం లను ఎంపిక చేశారు. నూతనంగా ఎన్నికైన యువజన కమిటీ సభ్యులు కురుబల ఐక్యత మరియు కురుబల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. మాకు సత్యసాయి జిల్లా యువజన విభాగంలో మండలానికి అధిక ప్రాధాన్యత కల్పించడానికి కృషిచేసిన బిజెపి మండల కన్వీనర్ దేవర రామ్మోహన్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని కొత్తగా ఎన్నికైన సభ్యులు తెలిపారు.

## వివాహ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంఎల్సీ



వివాహ కార్యక్రమంలో పాల్గొన్న గుండుమల

**గుడిబండ జూన్ 22 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో సీనియర్ పాత్రికేయులు షబ్బీర్ మేనకోడలు వివాహం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర

## టీచరుగా మాధవ సేవలు మరువలేనివి



రిటైర్డ్ హెచ్ఎం పివి మాధవను సత్కరిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు జూన్ 22 ప్రభాతవార్త**

ఏపీటీఎఫ్ సంఘ ఉద్యమ నాయకుడిగా విద్యారంగా అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని , సమాజాభివృద్ధికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. శ్రీ సత్య సాయి జిల్లా ఆగలి మండలం ఇనగలూరు జడ్పీహెచ్ఎస్ నందు ప్రధానోపాధ్యాయులు పనిచేస్తూ గా మే నెల 31వ తేదీన పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా ఆయనకు కొత్తచెరువు బాలుర ఉన్నత పాఠశాల నందు పదవీ విరమణ వీడ్కోలు సన్మాన సభ ను ఆ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ప్రతి ఉద్యోగి కి పదవీ విరమణ తప్పనిసరి అన్నారు. సమాజంలో ఉపాధ్యాయులకు ఎంతో గౌరవమైన స్థానం ఉందని పేర్కొన్నారు. ఏపీటీఎఫ్ జిల్లా పూర్వాధ్యక్షులు పివి మాధవ పదవీ విరమణ ఆత్మీయ వీడ్కోలను ప్రస్తుత ఏపీటీఎఫ్ సంఘ నాయకులు జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీనివాసులు అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ సంఘ నాయకులు మాట్లాడుతూ పివి మాధవ ఏపీటీఎఫ్ సంఘానికి విద్యారంగానికి చేసిన సేవలు అమోఘం అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కోనంకే అశోక్ కుమార్ రఘురామిరెడ్డి రాష్ట్ర పూర్వ కార్యదర్శి నరసింహులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ చంద్ర రాయల్ వెంకటేష్ సిరాజుద్దీన్ కే నరేష్ కుమార్ బి కే ముత్యాలప్ప జై త్రిమూర్తి రవికుమార్ ఎల్ చంద్ర రవీందర్ రెడ్డి నాగభూషణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర పూర్వం అధ్యక్షులు రఘురాం రెడ్డి ప్రధాన కార్యదర్శి పాండురంగ వరప్రసాద్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే అశోక్ కుమార్ రాష్ట్ర కార్యదర్శి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు ప్రధాన కార్యదర్శి చంద్ర పూర్వ రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, ఉపాధ్యాయులు,వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దేశ సంపద కుబేరుల పాలు

- మోడీకి దత్తపుత్రులు అంబానీ, ఆదాని
- మహాసభలో సిపిఐ నేతలు విమర్శ



మహాసభలో మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్

**బత్తలపల్లి, జూన్ 22 ప్రభాతవార్త**

దేశ సంపదను కేంద్ర ప్రభుత్వ పెద్దలు పేదలను మరచి, అపర కుబేరులకు దోచిపెడుతున్నారని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమతం కాటమయ్య, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్‌లు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రమైన బత్తలపల్లిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప,సిపిఐ మండల కార్యదర్శి బండల వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ మండల మహాసభలకు ముఖ్య అతిథులుగా హాజరైన కమతం కాటమయ్య, వేమయ్య యాదవ్ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, హోంమంత్రి అమిత్ షా ద్వయం 11 సంవత్సరాల కేంద్ర పాలనలో ఆదాని, అంబానీలకు దేశ సంపదను దోచిపెడుతున్నారని విమర్శించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉద్యమ చరిత్ర కలిగిన ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీయేనని దేశంలో పలు చట్టాలు అమలుకు నోచుకున్నాయంటే ఆ ఘనత కమ్యూనిస్టు పార్టీలదేనన్నారు. పాలక నేతలు అమలు చేస్తున్న అనేక ప్రజావ్యతిరేక విధానాలు, ప్రజా సమస్యలపై పోరాడుతున్నది, ఉద్యమాల చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీదేనన్నారు.దేశంలో ఉన్న సంపదపై దేశ ప్రజలందరికీ హక్కేనని ఆ సంపద ప్రజలందరికీ దక్కాలన్నారు.సిపిఐ ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ తదితరులు భారత కమ్యూనిస్టు పార్టీ ఏర్పడినప్పటి నుండి ప్రజల పక్షాన పోరాటాలు ఉద్యమాలు,సాధించిన వాటిపై వివరించారు. అంతకుమునుపు బత్తలపల్లి కూడలిలో సిపిఐ జెండాను నేతలు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కమతం కాటమయ్యతో పాటు ధర్మవరం నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కమతం కాటమయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప,దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రామకృష్ణ, బత్తలపల్లి, ముదిగుబ్బ సిపిఐ మండల కార్యదర్శులు బండల వెంకటేష్,చల్లా శ్రీనివాసులు నాయుడు,రమణ,బత్తల నాగభూషణ,సన్న పెద్దన్న, సత్యమయ్య, లక్ష్మీనారాయణ,గ్రామ కమిటీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్ వార్డెన్ నాగేంద్ర సింగ్ సేవలు మరువలేనివి

- ఆత్మీయ సన్మాన సభలో వక్తలు



బిసి హాస్టల్ వార్డెన్ ఆర్ నాగేంద్ర సింగ్ ని సన్మానిస్తున్న దృశ్యం

**కొత్తచెరువు జూన్ 22 ప్రభాతవార్త**

శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు. మండల కేంద్రంలో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖలో బాలుర వసతి గృహ సంక్షేమ అధికారి ( హాస్టల్ వార్డెన్ ) పదవి విరమణ పొందుతున్న ఉత్తమ అవార్డు గ్రహీత ఆర్ నాగేంద్ర సింగ్ ఆ శాఖకు ఆయన సేవలు మరువలేనివి అని రిటైర్డ్ ఏ ఎస్ డబ్ల్యూ ఓ రాజ కుల్లాయప్ప పేర్కొన్నారు కొత్తచెరువు బాలుర వసతి గృహం నందు వార్డెన్‌గా పనిచేస్తూ మే 31 వ తేదీ పదవి విరమణ పొందారు ఈ సందర్భంగా అనంతపురం రాంనగర్ లో సాయి పేరడైజ్ నందు ఆదివారం పదవి విరమణ ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం ఆ శాఖకు సంబంధించిన అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా. రిటైర్డ్ ఏ ఎస్ డబ్ల్యూ ఓ రాజకుల్లయప్ప బుక్క పట్నం హాస్టల్ వార్డెన్ లలిత కొత్తచెరువు బాలికల హాస్టల్ వార్డెన్ సులోచన , విష్ణువర్ధన్ రెడ్డి మారుతి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ నాగేంద్ర సింగ్ అటెండర్ నుంచి హాస్టల్ వార్డెన్ గా ప్రమోషన్ పొంది సుదీర్ఘంగా 40 సంవత్సరాలు పనిచేశారు ఆయనకు వృత్తి పట్ల అంకిత భావంతో పనిచేస్తూ వార్డెన్ గా రిటైర్డ్ అవుతున్న ఆయన ను పలువురు ఉద్యోగులు ప్రశంసించారు వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఉద్యోగులు బంధువులు స్నేహితులు పలువురు నేతలు ఆయనకు పూలమాలలు బొకేలు దుశాల్వాలు సత్కరించి ఆత్మీయ వీడ్కోలు తెలిపారు.

ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసమూర్తి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షులు మద్దనకుంటప్ప, జిల్లా లింగాయత్ అధ్యక్షుడు దుర్గేష్, సుబ్బారెడ్డి, లాయర్ శివకుమార్,లక్ష్మీనరసప్ప, భీమరాజు, ఎంపిటిసి వనజాశేఖర్, లాయర్ శివకుమార్,శ్రీరామప్ప,రాము,జయణ్ణ తదితరులు పాల్గొన్నారు.

# విద్య తోనే సర్వతో ముఖాభివృద్ధి

## - రజక విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమంలో వక్తలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

నేడు 2262025 తేది నా అనంతపురం నగరం నందలి స్థానిక ప్రెస్ క్లబ్ నందు రజక విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు కార్యక్రమం ఘనంగా నిర్వహిం చడమైనది. ఈ కార్యక్రమంనకు జిల్లా అధ్యక్షులు ఎక్కలూరు రంగనాథ్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా బెల్ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్స్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేకర్, సురేష్, ఉద్యోగ విద్యావంతుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు పి.కమ్మన్న, ప్రధాన కార్యదర్శి దోగురు శ్రీ హరి, జిల్లా రజక అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎన్‌సి.నారాయణస్వామి, జిల్లా పరిషత్ రిటైర్డ్ సూపరింటెండెంట్ కృష్ణమూర్తి గారు, వక్తలు డాక్టర్ ముత్యాలు తెలుగు లెక్చరర్, రామలింగయ్య ప్రై టీచింగ్ అసిస్టెంట్, జిల్లా కార్యదర్శి సుధాకర్ బాబు,బాలకమ్మన్న, ముత్యాలు,ఉపాధ్యక్షులు సిండికేట్ బ్యాంకు బయన్న, ముఖ్య నాయకులు ప్రభాకర్, హాస్పిటల్ శివ, రంగనాయకులు, సింగారం ప్రసాద్, సుధాకర్ తూట్రుళ్లపల్లి వివాహవేదిక వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.. ఈ సందర్బంగా వక్తలు పి.కమ్మన్న మాట్లాడుతూ.. అనాదిగా రజకులు వృత్తి మీద ఆధారపడి జీవించారని కానీ నేడు అన్నీ వర్గాలతో పాటు రజకులు కూడా అభివృద్ధి చెందాలంటే చక్కగా ఉన్నత విద్యను అభ్య సించడం వల్లనే సాధ్యమని తెలిపారు. చదవడం వల్ల నే ప్రతి ఒక్కరు సంఘాన్ని, సమాజాన్ని, జీవితాన్ని రాజకీయాలను అర్థం చేసుకోగలుగు తారని కాబట్టి ప్రతి విద్యార్థి ఉన్నత చదివి మంచి ఉద్యోగం సంపాదించి కులానికి కుటుంబా నికి మంచి పేరు తేవాలని కోరా రు. డాక్టర్ ముత్యాలు



ప్రతిభా పురస్కారాన్ని అందజేస్తున్న దృశ్యం

మాట్లాడు తూ.. విద్యలో కేవలం సాఫ్ట్వేర్ రంగమే కాకుండా ప్రభుత్వ రంగ ము, ప్రైవేట్ రంగమునిలో అనేక రకములైన అవకాశములు ఉన్నాయని వాటిని సద్విని యోగం చేసుకోవాలని కోరారు. రంగనాథ్ మాట్లాడు తూ.. గత 15 సంవత్సరాలనుండి ఈ కార్యక్రమం రజకుల సర్వతోముఖభివృద్ధి కొరకు నిర్వహిస్తున్నామని రజకులు అన్ని రంగాలలో అభివృద్ధి చెం దాలని కోరారు. ఈ కార్యక్ర మం నందు 10వ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 19 మంది కి అదేవిధంగా ఇంట ర్మీడియట్ నందు అత్యధిక మార్కులు సాధించిన 13 మందికి అవా ర్డు లు ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంకు హాజరైన కుల ప్రముఖులకు ఘనంగా సన్మానించారు.

# రద్దు అయిన నోటిఫికేషన్ ద్వారా ఇద్దరికీ సెక్టోరియల్ పోస్టులు ఇవ్వడం విద్యాశాఖ ఉన్నతాధికారులు భారీగా (ముడుపులు) అవినీతి పాల్పడడం దారుణం

## - రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి (ఆర్‌హెచ్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ ఉజ్వల్..

అనంతపురం న్యూటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

రద్దు అయిన నోటిఫికేషన్ ద్వారా ఇద్దరికీ సెక్టోరియల్ పోస్టులు ఇవ్వడం విద్యాశాఖ ఉన్నతాధికారులు భారీగా (ముడుపులు) అవినీతి పాల్పడడం దారుణం అని రిజర్వేషన్ హక్కుల పరిరక్షణ సమితి (ఆర్‌హెచ్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు జీవీ ఉజ్వల్ పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. గత సంవత్సరంలో అనంతపురం జిల్లా సమగ్ర శిక్ష కార్యా లయంలో ఖాళీగా ఉన్న సెక్టోరియల్, అసిస్టెంట్ సెక్టోరియల్ పోస్టులకు నోటి ఫికేషన్ ఇవ్వడం జరిగింది. గత జిల్లా విద్యాశాఖ అధికారి వరలక్ష్మి జీ వోలు రూల్స్ పక్కన పెట్టి ఇష్టానుసారంగా నోటిఫికేషన్ జారీ చేసి డబ్బులు తీసు కుని కొంతమందిని సెలెక్ట్ చేయడం జరిగింది. కానీ ప్రజా సంఘాలు ఆమె అవినీతిని ఎండగట్టి జరిగిన అవకతవకలు మీద భారీగా నిరసన తెలపడంతో పై అధికారులు ఈ నోటిఫికేషన్‌ను రద్దు చేయడం జరిగింది కానీ ఒక సంవత్సరం తర్వాత ఆ నోటిఫికేషన్ ద్వారా ఇద్దరితో లక్షలాది రూపా యలు అవినీతికి పాల్పడి విద్యాశాఖలు ఉన్నతాధికారులు అడ్డంగా ఇద్దరు సెక్టార్ల అధికారులను సెలెక్ట్ చేసి నియమించడం ప్రభుత్వ విధానాలకు ప్రభుత్వ జీవోకు పూర్తి విరుద్ధం కేవలం డబ్బులును తీసు కుని అవినీతికి పాల్పడి విద్యాశాఖ అధికారులు రూ ల్స్ విరుద్ధంగా ఇద్దరు అపాయింట్మెంట్ చేయడం జరిగింది. కావున ఇంత అవినీతికి పాల్ప డిన టువంటి ఉద్యోగ శాఖ అధికారుల నిరంకుశ వైఖరిని ఖండిస్తూ వాళ్ళిద్దరి నియామకాలు రద్దుచేసి కొత్తగా నోటిఫికే షన్ వచ్చి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉద్యోగులకు అవకాశం కల్పించి సామా జిక న్యాయం చేయాలని రిజర్వే షన్ హక్కుల పరిరక్షణ సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు జీవి ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేయ డం జరిగింది.



జీవీ ఉజ్వల్

# శ్రీసాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత యాడికి పోలీస్ జట్టు

## - గెలుపొందిన జట్టుకు ట్రోఫీ అందచేసిన సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ

యాడికి, జూన్ 22 ప్రభాతవార్త

యాడికి మండల కేంద్రంలోని బుగ్గ రోడ్డు సాయిబాబా గుడి సమీపంలో గత 15 రోజులుగా నిర్వహిస్తున్న శ్రీసాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. ఫైనల్ మ్యాచ్‌కు ముఖ్య అతిథులుగా యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ, యాడికి ఎస్ఐ వెంకటరమణయ్య, లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు, స్టాంపు రైటర్ జూటూరు రజాక్ హాజరయ్యారు. ఈ టోర్నీలో 60 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన యాడికి పోలీస్ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 98 పరుగులు సాధించగా అనంతరం బ్యాటింగ్ చేసిన పెద్దపప్పూరు జట్టు 93 పరుగులు సాధించి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. శ్రీసాయి క్రికెట్ టోర్నమెంట్ విజేతగా యాడికి పోలీసు జట్టు, రన్నర్స్‌గా పెద్దపప్పూరు జట్టు ట్రోఫీలను అందుకున్నాయి. మూడవ స్థానాన్ని యాడికి జూటూరు సర్దార్ జట్టు కైవసం చేసుకుంది. మొదట విజేతగా గెలిచిన యాడికి పోలీసు జట్టుకు 20 వేల రూపాయలతో ట్రోఫీని సర్దార్ అలీ ఆయిల్ మిల్ యజమాని యాడికి సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ చేతుల మీదుగా అందచేశారు. రన్నర్స్‌గా నిలిచిన పెద్దపప్పూరు జట్టుకు బిఎన్‌బివిఎస్ ట్రేడర్స్ యాజ మాన్యం 10 రూపాయలతో పాటు ట్రోఫీని అందచేశారు. మూడవ స్థానంలో నిలిచిన యాడికి జూటూరు సర్దార్ జట్టుకు వై.పురుషోత్తం 5 వేల రూపా యలను అందచేశారు. ఈ కార్యక్రమంలో జూటూరు బ్రదర్స్ ఇస్మా యిల్, అమీర్‌బాష, మహబూబ్‌రబ్బాని, సర్దార్, ఫిరోజ్, సోయాబ్, నిర్వా హకులు దస్తగిరి, జక్కా నాగరాజు, గురు, హరి, రవి, అరుణ్, అంజి బాబు, నరేంద్ర, జాఫర్, రామాంజనేయులు, రంగనాయకులు పాల్గొన్నారు.



గెలుపొందిన జట్టుకు ట్రోఫీ, చెక్కు అందచేస్తున్న మహమ్మద్‌రఫీ

# ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు మాత్రమే "తల్లికి వందనం" పథకం ర్తింపచేయాలి

అనంతపురం న్యూటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తల్లికి వందనం పథకం పేద విద్యార్థులకు కల్పతరువు లాంటిది. ఈ పథకం ప్రవేశపెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కి ధన్యవాదాలు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యా ర్థులు దారిద్ర్య రేఖకు దిగువ ఉన్న విద్యార్థులు, మధ్య తరగతి విద్యార్థులు, బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి వస్తారు. వారికి మాత్రమే తల్లికి వందనం పథకం అమలు పరచాలని స్కూల్ అసిస్టెం ట్స్ అసోసియేషన్ ప్రతిపాదిస్తున్నదని స్కూల్ అసిస్టెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బొల్లే రాజశేఖర్, ఆ సంఘం నేతలు పేర్కొన్నారు. ఎందుకంటే ప్రయివేటు పాఠశాలలో చదివే విద్యార్థుల తల్లి తండ్రులకు ఆర్థిక పరిస్థితులు మెరుగ్గా ఉంటాయి. వారు డబ్బు కట్టి చదివించే స్తోమత ఉంటుం ది, అలాగే ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు కూడా ప్రయివేటు పాఠశాలల వైపు వెళ్లే అవకాశం ఉంది, ఫలితంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య గణ నీయంగా తగ్గిపోయే పరిస్థితి ఉంది. కావున రాష్ట్ర ప్రభుత్వం మా అభ్యం ర్థనను పరిగణనలోకి తీసుకోవాలని కోరుకుంటుంది. తల్లికి వందనం పథకం కేవలం ప్రభుత్వ పాఠ శాల విద్యార్థులకే అమలు చేస్తే విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించే ందుకు సిద్ధంగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తగిన నిర్ణయం తీసుకుంటుందని కోరుతున్నామన్నారు.



బొల్లే రాజశేఖర్

# దొరికిన బంగారు గొలుసు అప్పగింత



దొరికిన గొలుసును అప్పగిస్తున్న ఉపాధ్యాయురాలు

కదిరి, జూన్ 22 ప్రభాతవార్త

దొరికిన బంగారు గొలుసును నిజాయితీగా ప్రైవేట్ పాఠశాల ఉపాధ్యాయు రాలు పోలీసులకు అప్పగించింది. ఇందుకు సంబంధించి కదిరి డీఎస్పీ శివనారాయణస్వామి తెలిపిన వివరాల మేరకు నిన్నటిరోజు(శుక్రవారం) సుమారు 6 గంటల సమయంలో పట్టణంలో బిడి ఫ్యాక్టరీలో అకౌంటెంట్‌గా పని చేస్తున్న ఇజ్రాయెల్ అనే వ్యక్తి తన బైక్‌పై వలీ సాబ్ రోడ్డులో వెళ్తుండగా బంగారు గొలుసు ఉన్న బ్యాగ్‌ను పోగొట్టుకున్నారన్నారు. అదే సమయంలో అటుగా వెళ్తున్న విజయలక్ష్మి ప్రైవేట్ పాఠశాలలో పని చేసే ఉపాధ్యా యురాలికి దొరకడంతో ఆ బ్యాగ్‌లో బంగారు గొలుసు ఉన్న విషయం గమని ంచి నిజాయితీగా అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డికి అప్పగించడంతో శనివారం గొలుసు పోగొట్టుకున్న ఇజ్రాయెల్‌కు డిఎస్పీ శివనారాయణస్వామి ఆధ్వర్య ంలో బంగారు గొలుసును అప్పగించారు. దొరికిన గొలుసు విలువ సుమారు 4 లక్షలు అని, నిజాయితీగా గొలుసును అప్పగించిన ప్రైవేట్ పాఠశాల ఉపా ధ్యాయురాలికి డిఎస్పీ శివనారాయణస్వామి, అప్‌గ్రేడ్ సిఐ నిరంజన్‌రెడ్డిలు అభినందించారు.

# జీవన శైలి మారడానికి మూలం యోగ

అనంతపురం కల్చరల్, జూన్ 22 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ నిత్యం యోగా చేయడం ద్వారా జీవన శైలిలో మార్పులు సంభవిస్తాయని వక్తలు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని పతాంజలి, విశ్వహిందూ పరిషత్ సంయుక్తంగా పతాంజలి యోగ కేంద్రం యోగాసనాలు చేశారు. ముఖ్య అతిథిగా పతాంజలి యోగా కేంద్రం బాబురావు స్వామి, విశ్వహిందూ పరిషత్ తాళంకి వెంకట రత్నమయ్య యోగ కేంద్ర సభ్యులు పాల్గొన్నారు. 60 మందికి యోగ ఆసనాలలో దాదాపు 120 సెట్స్ సూర్య నమస్కా రాలు, శ్వాస మీద ధ్యాస, ఇతర వాటిపై ఆసనాలను చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ భారత సంస్కృతిని, పరంపరను తెలియజేసే యోగాసనాలను అందరూ ప్రతిరోజు అభ్యాసం చేయాలి అన్నారు.ఈరోజు ఒక్క రోజుకే పరిమితం కాకుండా ప్రతిరోజు ఆరోగ్యంపై దృష్టి పెట్టి యోగా చేయాలన్నారు. యోగ నిత్యం చేసుకోవడం ద్వారా మానసిక రుగ్మతలు దూరం అవుతాయి అన్నారు. జీవన శైలిలో అనేక మార్పులు కూడా వస్తాయి. అన్నారు. కార్యక్రమంలో న్యాయవాది విజయకుమార్, సోమశేఖర్, విశ్వనాథరెడ్డి, కోనేటి రమణబాబు సూర్యనారాయణ, మురళి సురేష్, రమణ ఆదినారాయణ తిరుపతయ్యశ్రీనివాసులు కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పుట్లూరు, జూన్ 22 ప్రభాతవార్త

పుట్లూరు మండల కేంద్రంలోని జెడ్‌పి ఉన్నత పాఠశాలలో 1999-20 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్బంగా అప్పటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ ఒకరికొకరు యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి అప్పటి ఉపాధ్యాయురాలు, ప్రస్తుత హెచ్‌ఎం శ్రీదేవి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ దాదాపు 25 సంవత్సరాల క్రితం తమ వద్ద విద్యను అభ్యసిం చిన విద్యార్థినీ, విద్యార్థులు ఎంతో ప్రయోజకులు కావడం అభినం దనీయ మన్నారు. తాము బోధించిన విద్యను చక్కగా నేర్చుకుంటూ ఉన్నత స్థానాల్లో తమ శిష్యులు వుండడం ఆనందంగా వుందన్నారు. తమ కుటుంబ అభ్యు న్నతి కోసం పాటుపడుతూ సమాజంలో పదిమందికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించాలని వారు ఆకాంక్షించారు. అనంతరం గురువులను పూర్వవిద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి హాజరైన రామాంజనేయులు

తాడిపత్రిటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

కర్నూలు జిల్లా ఆదోనిలో రజక ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ప్రతిభ పురస్కారాల కార్యక్రమానికి తాడిపత్రికి చెందిన రజక కార్పోరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, రజక వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ చైర్‌పర్సన్ సావిత్రి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ఇందులో భాగంగా 10వ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాల్లో అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు అంటే కేవలం బట్టలు ఉతకడానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో ముందుకెళ్లాలని కోరారు. విద్యార్థులు మరింత ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. రజక ఉద్యోగ సంఘాల వారు గత 14 సంవత్సరాల నుండి ఈ ప్రతిభ పురస్కారాలు అందచే స్తు ఒడడం పట్ల ఉద్యోగ సంఘాలు, ఉపాధ్యాయులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియ చేశారు. విద్యార్థులకు ఉన్నతమై న విద్యను అందించే దిశలో ఆంధ్రప్రదేశ్ రజక కార్పోరేషన్ అండగా వుంటుందని తెలిపారు. ఇందులో భాగంగా దాదాపు వంద మంది విద్యార్థులకు రజక ప్రతిభ పురస్కారాలు అందచేశారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న రామాంజనేయులు

# పూర్వపు విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

శింగనమల, జూన్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2002-23 10వ తరగతి చదివిన పూర్వపు విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్ర మంలో పాల్గొన్నారు. ఈ సందర్బ ంగా వారు తమకు విద్యాబోధన చేసిన గురువులకు ఘనంగా స్వా గతం పలికి శాలువాతో సత్క రించి పూలబొ కేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమానికి గురు వులు చంద్రశేఖర్, మధుసూ ధన్, లక్ష్మిరెడ్డి, దివాకర్‌రెడ్డి, శశిశర్మ, ఆదినా రాయణ, రాంభూపాల్‌రెడ్డి, సి.చంద్రశేఖర్‌లు హాజరయ్యారు. ఈ సందర్బ ంగా విద్యార్థులు అందరూ 22 సంవత్సరాల తర్వాత ఒకే చోట కలిసి ఒకరికి ఒకరు తమ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అప్పటి తమ మధుర జ్ఞా పకాలను నెమరు వేసుకున్నారు. అనంతరం విందు ఆరగించి సాయంత్రం వరకు సంతోషంగా గడిపి తమతమ గ్రామాలకు వెళ్లారు.



పూర్వపు విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసిన దృశ్యం

# శ్రీఅశ్వత్థనారాయణస్వామికి విశేషపూజలు

పెద్దపప్పూరు, జూన్ 22 ప్రభాతవార్త

మండలంలోని చిన్నపప్పూరు సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీఅశ్వత్థనారాయ ణస్వామికి ఆదివారం విశేష పూజలు నిర్వహించారు. ఇందు లో భాగంగా శ్రీఅశ్వత్థనారా ణస్వామికి, శ్రీచక్రభీమలి ంగేశ్వ రునికి అర్చకులు పంచా మృతా భిషేకాలు నిర్వహించారు. అనం తరం స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు తరలివచ్చి శ్రీఅశ్వత్థనారా యణస్వామి, శ్రీచక్రభీమలింగేశ్వ రస్వామివారిని దర్శించుకుని తమ మొక్కులు చెల్లిం చుకున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



శ్రీఅశ్వత్థనారాయణస్వామికి పూజలు నిర్వహించిన దృశ్యం

# అర్చకునిపై దుర్భాషలాడిన ఇఒ

పుట్లూరు, జూన్ 22 ప్రభాతవార్త

తమ సమస్యలు పరిష్కరించాలని పిజిఆర్‌ఎస్ కార్యక్రమంలో ఓ అర్చకుడు వినతిపత్రం ఇవ్వడంతో తన సమస్యను పరిష్కరించకుండా జాప్యం చేయడంతో జిల్లా దేవాదాయశాఖ అధికారులతో చివాట్లు పెట్టిస్తావా అంటూ ఇఒ అసభ్యపదజాలంతో దూషించిన ఆడియో రికార్డ్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. వివరాల్లోకి వెళితే మండలంలోని చింతకుంట గ్రామంలో అతి పురాతణమైన శ్రీకాలభైరవస్వామి దేవాలయం వుంది. దేవాలయానికి అర్చకులు ఏడాది కొకసారి అర్చకత్వం చేస్తున్నారు. కాగా అర్చకుడు సూర్యప్రకాష్‌మూర్తి తన అర్చకత్వం కొనసాగించాలని జిల్లా దేవాదాయ శాఖ అధికారులను కోరారు. ఈ విషయంపై పలుమార్లు వినతులు ఇస్తుండడంతో దేవాదాయ శాఖ ఇఒ మురళీకృష్ణను విచారణ చేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అయితే తాను కూడా నివేదిక సరిగా ఇవ్వలేదని తిరిగి జిల్లా దేవాదాయశాఖ అధికారులకు అర్చకుడు ప్రకాష్ తెలియచేశారు. దీంతో ఇఒ మురళీకృష్ణపై అధికారులు సీరియస్ అయ్యారు. తన సమస్య గురించి అర్చకులు ప్రకాష్ ఇఒ మురళీకృష్ణకు కాల్ చేయగా సహనం కోల్పోయి అధికారులతో నన్నుతిట్టిస్తావా అంటూ అసభ్య పదజాలంతో దూషించారు.

# వ్యభిచార గృహంపై దాడి - ఒక విటుడు అరెస్ట్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 22 ప్రభాతవార్త

అనంతపురం మూడవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలోని రెవెన్యూ కాలనీలో నిర్వహిస్తున్న వ్యభిచార గృహంపై ఆదివారం అనంతపురం మూడవ పట్టణ పోలీసులు రైడ్ చేసి వ్యభిచార గృహం నిర్వహిస్తున్న నిర్వాహకులతో పాటు ఒక విటుడిని అరెస్ట్ చేసినట్లు త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ సిఐ శాంతిలాల్ తెలిపారు. ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.

# ఎస్కేయూ ప్రొఫెసర్ ని సన్మానించిన కాపు సంఘం నాయకులు



ప్రొఫెసర్ రవి ప్రసాద్ రావు ను సన్మానిస్తున్న కాపు సంఘం నాయకులు

అనంతపురం వైద్యం జూన్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ సిఆర్డిఏ అడ్వైజరీ కమిటీ మెంబర్‌గా నియమితులైన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ వృక్షశాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ రవి ప్రసాద్ రావును కాపు సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీ య సత్కారం చేశారు. రాష్ట్ర రాజధాని ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన కోర్ కమిటీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి ప్రొఫెసర్ రవి ప్రసాద్ నియామించినందుకు ఆయనకు వారు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాపు సంఘం సీనియర్ నాయకులు పేరూరు శ్రీనివాసులు బండ్లపల్లి గోపాల్ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# నిఖా వేడుకకు హాజరైన రమేష్‌రెడ్డి



వేడుకలో పాల్గొన్న రమేష్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని పుట్లూరు రోడ్డులో వున్న రఘు ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన నిఖా వేడుకకు వైసిపి రాష్ట్ర కార్యదర్శి రమేష్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆయన నూతన వధూ వరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియచేశారు. ఆయన వెంట పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# పారిశ్రామిక స్థలాల కేటాయింపుకై ఔత్సాహికుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, జూన్21, ప్రభాతవార్త; సంజీవరాయణ కోటే గ్రామంలో పారిశ్రా మిక ప్రాంతాన్ని (155 ఎకరాలు) అభివృద్ధి చేయాలని కర్ణాటక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి బోర్డు భావిస్తోంది. స్థలాల కేటాయింపు కోసం డిమాండ్‌కు సంబంధించి ఈ పారిశ్రామిక ప్రాంతంలో జీన్స్ మరియు వస్త్ర పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి ఉన్న ఔత్సాహిక పారిశ్రామికవేత్తల నుంచి దరఖాస్తులను ఆహ్వానించారు. ఆసక్తి గల వారు జూలై 11వ తేదీలోపు ఈ-మెయిల్ ద్వారా లేదా కర్ణాటక పారిశ్రామిక ప్రాంత అభివృద్ధి బోర్డు, బళ్లా రి లేదా డిప్యూటీ డైరెక్టర్, వస్త్ర మరియు చేనేత శాఖ, బళ్లారి జిల్లా పరిశ్ర మల కేంద్రానికి దరఖాస్తులను సమర్పించాలన్నారు. మరిన్ని వివరాలకు 7975234573, 9901313417, 9964768334 నంబర్‌లను సంప్రదించాలన్నారు.

# అర్హులందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలి

ఓబుళదేవరచెరువు, జూన్ 22, ప్రభాతవార్త : మండలంలో ఉన్న అర్హులైన నిరుపేదలందరికీ ఇంటి పట్టాలు ఇవ్వాలని వైద్యశాఖా మంత్రి సత్యకుమార్ యాద వ్‌ను బిజేపి మండల పార్టీ అధ్యక్షుడు వీరాంజి నేయులు కోరారు. ఆదివారం ధర్మవరం లోని మంత్రి క్యాంపు కార్యాల యంలో కలసి వినతి పత్రం ఇచ్చారు. వినతిపత్రంలో పే ర్కొన్న విధంగా నాలుగు వరు సల రహదారి పక్కన యం కొత్తపల్లి సర్వే నంబర్ 219లో 1.39 సెంట్లు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ఆ స్థలంలో మండల వ్యాప్తంగా ఉన్న అర్హులందరికీ అక్కడే ఇంటి పట్టాలు ఇస్తే అనుకూలంగా ఉంటుందన్నారు. ఇంటి పట్టాలు త్వరగా అందలే రెవె న్యూ అధికారులకు సిఫారసు చేయాలని మంత్రి సత్యకుమార్‌కు విన్నవిం చామన్నారు. సానుకూలంగా స్పందించి త్వరలో ఇంటి పట్టాలు అందేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చినట్లు వీరాంజినేయులు, బిజేపి నాయకులు మేకల వెంకటరమణ, కిష్టప్ప, ఇడగుట్ట చలపతి, గంగరాజులు తెలియచేశారు.



మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడుతున్న బిజేపి నాయకులు

# జూన్ 24న భారీ రక్తదాన శిబిరం

## - ఆరోగ్యవంతులు తప్పకుండా రక్తదానం చేయాలి

## - డి.సి.ప్రశాంత్‌కుమార్ మిశ్రా పిలుపు

ఫోటో నం. 22 బళ్లారి 01. డి.సి.ప్రశాంత్‌కుమార్ మిశ్రా

బళ్లారి, జూన్22, ప్రభాతవార్త; జిల్లా పరిపాలన, వివిధ జిల్లా స్థాయి విభాగాలు మరియు మినెరా స్టీల్ సహకారంతో జూన్ 24న ఉదయం 8 గంటలకు నగరంలోని అనంతపురం రోడ్డులోని కొత్త జిల్లా పరిపాలనా భవనం ప్రాంగణంలో భారీ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు డిప్యూటీ కమిషనర్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా తెలిపారు. శిబిరంలో జిల్లా మరియు తాలూకా స్థాయిలోని అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది, కళాశాల విద్యార్థులు, ప్రజలు స్వచ్ఛందంగా రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం వల్ల కొత్త రక్తం ఉత్పత్తి, రక్త ప్రసరణ సామర్థ్యం మరియు జ్ఞాపకశక్తి వంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. ప్రధానంగా ఇటీవలి రోజుల్లో వినిపిం చిన గుండెపోటు కేసులు 80 శాతానికి పైగా తగ్గుతాయన్నారు. రక్తదానం చేయడం వల్ల రక్తపోటుతో సహా రక్త కొవ్వు స్థాయిలు తగ్గుతా యన్నారు. ఒక వ్యక్తి నుంచి సేకరించిన రక్తాన్ని ఒక వ్యక్తి ప్రాణాలను కాపాడడానికి నాలుగు రూపాల్లో ఉపయోగించవచ్చన్నరు. మొత్తం రక్తం ప్లేట్‌లెట్లు, ప్లాస్మా, ప్యాక్డ్ సెల్స్ ఈ రోజుల్లో రక్తం అవసరం ఉన్నందున 18 యేళ్ల పైబడిన ప్రతి ఆరోగ్యవంతుడు రక్తదానం చేయవచ్చన్నారు. శస్త్ర చికిత్స డెలివరీ మరియు ప్రమాదాల సమయంలో, అత్యవసర శస్త్ర చికిత్సలు మరియు క్యాన్సర్ రోగుల రక్తహీనతతో బాధపడుతున్న గర్భిణీ స్త్రీల ప్రాణాలను కాపాడడానికి ఇది సహాయ పడుతుందన్నారు. కాబట్టి ప్రజల ప్రాణాలను కాపాడే పనిలో పాల్గొనాలన్నారు. 45 కిలోల కంటే ఎక్కువ బరువున్న మరియు 12.5 గ్రాముల కంటే ఎక్కువ హిమోగ్లోబిన్ ఉన్న 18 యేళ్ల పైబడిన మహిళలు ప్రతి నాలుగు నెలలకు ఒకసారి మరియు పురుషులు ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయవచ్చన్నారు.

# ప్రాఠశాల, కళాశాల విద్యార్థులు తప్పకుండా హెల్మెట్లు ధరించాలి - జిల్లా ఎస్పీ డా.శోభారాణి

బళ్లారి, జూన్22, ప్రభాతవార్త; భద్రతా దృష్ట్యా జిల్లాలోని అన్ని పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు ద్విచక్ర వాహనాలు నడుపుతున్నప్పుడు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాల ని జిల్లా ఎస్పీ డా.శోభారాణి సూచించారు. సంబంధిత విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, ఉపాధ్యా యులు అవగాహన కల్పించి, దీనిని నిర్ధారించుకోవాలని జిల్లా ఎస్పీ అన్నారు. ఆదివారం బళ్లారి నగరం, గ్రామీణ ప్రాంతాల్లోని అన్ని పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు, మేనేజ్‌మె ంట్ బోర్డు సభ్యుల సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడారు. బైకు రైడర్లు, పిలియన్ రైడర్లు హెల్మెట్లు ధరించా లన్నారు. ఒకవేళ హెల్మెట్లు ధరించకుండా ప్రయాణిస్తే జరిమానాలు విధి స్తామని హెచ్చరించారు. పాఠశా లలు, కళాశాలల వాహనాల డ్రైవర్లు అతివే గంగా, నిర్లక్ష్యంగా వాహనాలను నడపరా దన్నారు. అన్ని రహదారి భద్రతా నియమాలను పాటించాలన్నారు. వాహనా లపై ఎల్‌ఈడీ హెడ్‌లైట్లు, డ్రిల్, లౌడ్ హారన్‌లను ఏర్పాటు చేయకూ డదన్నారు. వాహనాలపై రిఫ్లెక్టర్ స్టిక్కర్ లను ఏర్పాటు చేయాలన్నారు. పాఠశాల, కళాశాల వాహనాల డ్రైవర్లు ఖాకీ యూనిఫాం ధరించాలని ఆదేశిం చారు. వాహనాలకు వాహన రిజిస్ట్రేషన్, సర్టిఫికెట్, బీమా పర్మిట్ తప్పని సరిగా ఉండాలన్నారు. ఒక సంవత్సర కంటే ఎక్కువ వయస్సు ఉన్న వాహనాలకు ఫిట్‌నెస్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. డ్రైవర్ అధికారిక డీఎల్ కలిగి ఉండాలన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్బంలో వివిధ పాఠశాలలు మరి యు కళాశాలల పరిపాలన అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.



. హెల్మెట్ల వాడకంపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ డా.శోభారాణి

# భూ రికార్డుల ఈ ట్రెజరీ ప్రారంభం

బళ్ళారి,జూన్ 22,ప్రభాతవార్త: జిల్లాలో భూ భద్రతా పథక పత్రాల డిజిటలైజేషన్ ఇప్పటికే కొనసాగుతందని అదనపు డిప్యూటీ కమీషనర్ మహ్మద్ జాబర్ తెలిపారు. నగరంలోని కొత్త జిల్లా పరిపాలనన భవనంలో భూమి రికార్డుల ఈ-ట్రెజరీ (ఆధునిక అర్కైవ్)ని సందర్శించి రైతులకు ప్రతిష్టాత్మకంగా కంప్యూటరీకరించిన కాపీలను అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ప్రాజెక్టు భూ సురక్ష యోజన కింద జిల్లా రెవెన్యూ శాఖ యొక్క అన్ని పత్రాలనలు కంప్యూటరీకరిఇంచే పని ఇప్పటికే ప్రారంభమైందన్నారు. జూలై 1వ తేదీ నుండి అన్ని తాలుకాల్లో డిజిటల్ ఫార్మాట్‌లో డిజిటల్ రికార్డును జారీ చేసే వ్యవస్థను ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది.

04ATP22_04ATP22.qxd 22-06-2025 PM 10:37 Page 1



## బదిలీపై తిరుపతికి వెళ్లిన డిఐపిఆర్ఓకి ఆత్మీయ వీడ్కోలు సన్మానసభ

అనంతపురం కలెక్టరేట్, జూన్ 22 ప్రభాతవార్త

అనంతపురం ఐఅండ్‌పిఆర్ డిఐపిఆర్ఓగా పనిచేస్తూ తిరుపతికి సాధారణ బదిలీపై వెళ్లిన డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి దంపతులకు ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను ఆదివారం వివేకానంద యోగ కేంద్రం ఆధ్వర్యంలో నగరంలోని ఆర్ట్స్ కళాశాల ఆవరణంలో నిర్వహించారు. డిఐపిఆర్ఓ, రేణుక దంపతులకు వివేకానంద యోగ కేంద్రం గురువు ఆంజనేయులు, అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, గురువు డాక్టర్ శ్రీనివాస్, దివాకర్, డాక్టర్ లక్ష్మినారాయణ, తదితరులు మెమొంటోలను అందచేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తిరుపతి పి.గురుస్వామిశెట్టి మాట్లాడుతూ తమ జీవితంలో మర్చిపోలేని విధంగా ఆత్మీయ వీడ్కోలు సన్మాన సభను నిర్వహించడం పట్ల వివేకానంద యోగ కేంద్రం గురువులకు, యోగా మిత్రులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నగరంలోని పిటిసి గ్రౌండ్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, ఇందులో వివేకానంద యోగా కేంద్ర మరియు యోగాసన అసోసియేషన్ స్పోర్ట్స్ అసోసియేషన్‌లు పాల్గొని సహకారం అందించడం పట్ల వివేకానంద యోగ, యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్‌లను అభినందిస్తూ ఎం.రాజ శేఖర్‌రెడ్డిని, దివాకర్, వై.ఆంజనేయులును ఆదివారం ఆర్ట్స్ కళాశాల యోగ సాధకులు అందరూ కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యో గ సాధకులు పరదేశి నాయుడు, మల్లికార్జున, గురు స్వామి, రమణ, రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.



డిఐపిఆర్ఓ పి.గురుస్వామిశెట్టి దంపతులను సన్మానించిన దృశ్యం

## కౌన్సిలింగ్ ను బహిష్కరించిన ఎంటిఎస్ టీచర్లు

### - మద్దతు తెలిపిన పలు ఉపాధ్యాయ సంఘాలు

అనంతపురం న్యూటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి యం.ప్రసాద్ బాబు ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో జిల్లా సైన్ సెంటర్లో ఎంటిఎస్ టీచర్లకు కౌన్సిలి ంగ్ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు జరగాల్సిన కౌన్సిలింగ్ ప్రక్రియను మధ్యాహ్నం రెండు గంటలకు వాయిదా వేస్తారు. అయితే మధ్యాహ్నము కౌన్సెలింగ్ కేంద్రంలోకి వెళ్తున్న డీఈఓను ఎంటిఎస్ టీచర్లతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు అడ్డుకున్నారు. మధ్యాహ్నం ఎంటిఎస్ టీచర్లు కౌన్సిలింగ్ ను బాయికట్ చేసి ఆందోళన చేపట్టారు. ఈ ఆందోళనకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎంటిఎస్ టీచర్లు మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా లోని 594 మంది ఎంటిఎస్ టీచర్లకు విద్యాశాఖ 693 ఖాళీలను జిల్లా కేంద్రానికి దగ్గర్లో కాకుండా జిల్లా శివారు ప్రాంతాల్లో చూపించారని, రూ.32,670 జీతం తో దూరప్రాంతాలకు వెళ్లి విధుల నిర్వర్తించడానికి కష్టంగా ఉంటుందని, అంతే కాకుండా చాలామంది ఎంటిఎస్ టీచర్లు పదవీ విరమణకు దగ్గర్లో ఉన్నారని, ఇలాంటి పరిస్థితుల్లో దూర ప్రాంతాల్లో ఎక్కువ ఖాళీలు చూపిం చడం బాధాకరంగా ఉందన్నారు. అందువలన యంటిఎస్ టీచర్లకు మున్సిపాలిటీల్లో చాలా ఖాళీలు ఉన్నాయని, వాటిలో సగం ఖాళీలు తమకు చూపించి అక్కడికి బదిలీ చేయాలని, లేకపోతే కౌన్సిలింగ్‌ను బాయికట్ చేస్తుంటామని విద్యాశాఖ అధికారులను హెచ్చరించారు. ఈ విషయం పైన డిఈఓ ఎం.ప్రసాద్ బాబు ను వివరణ కోరగా. మేము కౌన్సిలింగ్ నిర్వహిం చామని, అయితే ఈ కౌన్సిలింగ్ కు ఎంటిఎస్ టీచర్లు రాలేదని, పలు సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని వాటిని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. అయితే మేము మాత్రం కౌన్సిలింగ్ ను వాయిదా వేయలేదని తెలిపారు.



కౌన్సిలింగ్ ను బాయికట్ చేసి ఆందోళన చేస్తున్న ఎంటిఎస్ టీచర్లు

## సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లండి

ధర్మవరం, జూన్ 22(ప్రభాతవార్త)



మంత్రి కి వినతిపత్రం అందజేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నాయకులు

సచివాలయ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు బాస్కర్ రాష్ట్ర వైద్యఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్యాదవ్ను కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం ఎన్డీఏ కార్యాలయంలో మంత్రిని కలిసి సచివాలయ ఉద్యోగుల సమస్యల గురించి వివరించారు. దీంతో స్పందించిన మంత్రి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయ ఉద్యోగుల సమస్యలను దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## చిరుత సంచారం..

### భయాందోళనలో ప్రజలు



చిరుత సంచరిస్తున్న దృశ్యం

అగళి, జూన్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని పి.బ్యాడిగెర సమీపంలో చిరుత ఉదయం వేళల్లోనే యదేచ్చగా తిరుగుతున్నా ఫారెస్ట్ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నెల రోజులుగా పి.బ్యాడిగెర, తాండ, గాయత్రి కాలనీ, ఉల్లెకెర తదితర గ్రామాల ప్రజలు నిద్రలేని రాత్రులు గడుపుతున్నారు. చిరుత ఇప్పటికే పలు మూగ జీవాలపై దాడి చేసింది. గ్రామ సమీపంలో చిరుతతిరుగుతున్నా దాని గురించి పట్టించుకోవడం లేదని, పొలాలకు వెళ్లే రైతులు వివిధ పనుల నిమిత్తం గ్రామాలకు వెళ్లే ప్రజలు చిరుత సంచారం వల్ల భయాందోళనకు గురవుతున్నారు. నెల రోజులుగా చిరుత యదేచ్ఛగా తిరుగుతోంది. సదరు చిరుతను పట్టుకుని ఫారెస్ట్ అధికారులు జూలోకి వదలాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఎంటిఎస్ ఉపాధ్యాయులకు అన్ని ఖాళీలను చూపించాలి

### - ఏపీటీఎఫ్ నేతలు డిమాండ్

అనంతపురం న్యూటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

మినిమం టైం స్కేల్‌తో పనిచేస్తున్న ఎంటిఎస్ ఉపాధ్యాయులకు సుదూర ప్రాంతాల్లో జిల్లాలోని బార్డర్ పాఠశాలలలోని ఖాళీలను మాత్రమే చూపించడం అన్యాయమని వారికి న్యాయం చేస్తూ అన్ని మండలాలలో ఏకోపాధ్య పాఠశాలలుగా ఉన్న ప్రతి పాఠశాలలోనూ ఖాళీలుగా చూపించాలని ఏపీటీఎఫ్ డిమాండ్ చేస్తుంది. జిల్లాలోని అనేక ఏకోపాధ్యా ఉపాధ్యాయులు ఉన్న ప్రాథమిక పాఠశాలలకు ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలి. దాదాపు 300 పైగా ఖాళీలు ఉన్న మున్సిపల్ పాఠశాలలకు ఎంపీ ఉపాధ్యాయులను కేటాయించాలి. ఉపాధ్యాయులు లేని ప్రాథమికో న్నత పాఠశాలలకు కూడా ఎంటిఎస్ ఉపాధ్యాయులను కేటాయించాలి. అనంతపురం డీఈవో ప్రసాద్ బాబుకి పై డిమాండ్లపై ప్రాతినిథ్యం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ సిరాజుద్దీన్, పూర్వ రాష్ట్ర కార్యదర్శి బి నరసిం హులు, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయి నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్ వెంకట రమణ, నాయకులు అడవిరాజు, హనుమంతు తదితరులు పాల్గొన్నారు.



డిఇఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

## ఆగష్టు 3 న బహుజన ప్రజాప్రతినిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంను జయప్రదం చేయండి

### - చట్ట సభ లలో బిసి లకు 44 శాతం రిజర్వేషన్ల సాధనకు మద్దతూ ఇవ్వండి. బహుజను లకు డా. పోతుల నాగరాజు పిలుపు.

అనంతపురం జూన్ 22 ప్రభాతవార్త

దేశంలో స్వాతంత్రము తరువాత మొదటి సారి కులాల వారీగా జనాభా లెక్కలు చేపట్టాలని కేంద్రం తీసుకోన్న నిర్ణయంను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్పిఎస్) స్వాగతీస్తూ ఈ డిమాండ్ సాధన కోసం గళం విప్పిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ,ఇందులో భాగస్వామ్యం వహించిన రాజకీయ పార్టీల అధ్యక్షులను, బహుజన వర్గాల కు చెందిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ,ఎంపీ లను, ప్రజా సంఘాల, కుల సంఘాల, మీడియా ప్రతి నిధులకు అభినందనలు తెలిపే కార్యక్రమంను రిజర్వేషన్ల పరిరక్షణ సమితి ( ఆర్పిఎస్) రిజర్వేషన్ల ఎంప్లాయిస్ ఫెడరేషన్ ( ఆర్ఈఎఫ్) ఆధ్వర్యంలో చేపట్టాలని నిర్ణయం తీసుకొని ఈ కార్యక్రమం కు ఇతర ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులను మద్దతు ఇవ్వాలని, రిజర్వేషన్ వర్గాలకు చెందిన ప్రతి ఒక్కరూ ఈ ఆత్మీయ సన్మాన కార్యక్రమం లో భాగస్వామ్యం కావాలని పిలుపు ఇచ్చారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వకు ఈ డిమాండ్‌లను 56 శాతం ఉన్న బిసి లకు చట్ట సభలలోనూ, విద్యా, ఉద్యోగాలలోనూ, స్థానిక సంస్థ లలోనూ 44శాతం రిజర్వేషన్ అమలు చేయడానికి ప్రభుత్వం ముందుకు రావాలని, ఈ డిమాండ్ సాధన కోసం బహుజన ప్రజాప్రతినిధులు తమ వేదిక లలో గళం విప్పాలని విజ్ఞప్తి చేస్తూ, దళిత, గిరిజన రిజర్వేషన్ జనాభా నిష్పత్తి ప్రకారం పెంచాలని, ప్రయివేట్, కార్పొరేట్ రంగాలలో రిజర్వేషన్ అమలుకు రాజకీయ పార్టీలు, మీడియా, బహుజన ప్రజాప్రతి నిధులు కృషి చేయాలని విన్నపం చేస్తున్నా రు. ఆగష్టు 3 న జరిగే బహుజన ప్రజాప్రతి నిధుల ఆత్మీయ సన్మాన కార్యక్రమంను విజవంతం చేయాలని సమావేశలో పాల్గొన్న ప్రతినిధులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమములో ఆర్ పి ఎస్ నాయకులు శేష పాణి, న్యాయ వాది పుల్లయ్య, శివ కృష్ణ, ఆర్ ఇ ఎఫ్ నాయకులు రాష్ట్ర అ ధ్యక్షులు. డా. ఆర్. నారాయ ణ నాయక్, జాతీయ కన్వీనర్ జి. నాగభూ షణ. జిల్లా అధ్యక్షులు రమేష్, ఎస్సీ ఎస్టీ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి, ఆర్ ఇ ఎఫ్ యూనివర్సిటీల కన్వీనర్ చింతన్న, రాష్ట్ర నాయకులు శ్రీరాములు, ఉమా శంకర్, లక్ష్మి నారాయణ, నాగరాజు, ఓబిలేసు, శ్రీనివా సులు, వరప్రసాద్, రాఘవేంద్ర, మహేష్ నాయక్,హాకీమ్, రాయల సీమ కన్వీనర్ నాగభూషణ, రైతు సంఘ నాయకులు కృష్ణ, రాయలసీమ యూని వర్సిటీ విద్యార్థి నాయకులు రమేష్ యాదవ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న బీసీ సంఘాల నాయకుడు డాక్టర్ పోతుల నాగరాజు, సంఘాల నాయకులు

## గుమ్మనూరు జయరాంను విమర్శించే అర్హత నీకెక్కడిది వైవీఆర్

### - డైరెక్టుగా విమర్శంచే ధైర్యం వైసీపీ నాయకులకు లేకనే ఎస్సీ ఎస్టీ బిసి కార్యకర్తలతో విమర్శలా - అసత్య ఆరోపణలు మానకుని మీపార్టీ ఖాళీ కాకుండా చూసుకోండి - విలేకరుల సమావేశంలో వైసీపీ నాయకులకు హితవు పలికిన టిడిపి నేతలు

పామిడి, జూన్ 22 ప్రభాతవార్త

గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను విమర్శించే అర్హత నీకెక్కడిది అని మాజీ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని టిడిపి నేతలు కత్రిమల ప్రభాకర్ చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, జింకల సంజీవకుమార్, గౌస్‌ఫీర, రాజేష్ నాయక్ ప్రశ్నించారు. పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఆదివారం ఆపార్టీ నేతలు విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. వైసీపీ పాలనలో ఎమ్మెల్యేగా ఇన్‌చార్జులను నియమించుకుని వారి ద్వార భూములు స్థలాల దోపిడి దందాలతో గుంతకల్లు నియోజకవర్గాన్ని అవినీతికి కేరాఫ్ అడ్రస్‌గా మార్చి వేసిన వై.వెంకట్రామిరెడ్డి గుమ్మనూరు జయరాంను విర్శంచటం దయ్యాలు వేదాలు వల్లించి నట్లుందన్నారు. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంను డైరెక్టుగా విమర్శించే దమ్ము ధైర్యం లేని వైసీపీ నాయకులు ఆపార్టీలోని ఎస్సీ ఎస్టీ బిసి మైనార్టీ కార్యకర్తల విమర్శలు చేయిస్తుండటం సిగ్గుచేటన్నారు. భవి ష్యత్తు ఎన్డీఏ కూటమిదే అన్నారు. టిడిపి క్రమశిక్షణ గల పార్టీ అని ఎలాంటి నిర్ణయానైనా తీసుకునే అధికారం అధినేతకు మాత్రమే ఉంటుందని తెలి పారు. గుంతకల్లు ఎమ్మెల్యే జయరాం అంటే ఒక బ్రాండ్ కార్యకర్తల కు భరోసా అంటూ రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తూ ఆంధ్రప్రదేశ్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాన్, మంత్రి నారా లోకేష్ లక్ష్యానికి అనుగుణంగా గుంతకల్లు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతున్న ఘనత ఆయనకే దక్కుతుందని తెలియజేశారు. ప్రజలు మా వెంటనే ఉన్నారని ఎన్నికలు ఏవైనా అవి ఎప్పుడొచ్చినా గెలుపు మత్రం ఎన్డీఏ కూటమి మద్దతు దారులదే అని జోశ్యం చెప్పారు. గుమ్మనూరు జయరాంపై అతస్య ఆరోప ణలు మానుకుని ఉనికి కోసం కాకుండా ముందు మీపార్టీ ఖాళీ కాకుండా చూసుకోవాలని వైసీపీ నాయకులకు హితవు పలికారు. విలేకరుల సమావే శంలో టిడిపి నాయకులు కొట్టం మాలిక్, రమేష్‌నాయక్, పల్లె శ్రీనివాసులు, మరుతీ వరప్రసాద్‌రెడ్డి, కరూరు శివశంకర్, మహబూబ్‌బాషా, రవి, బాల రాజు, టి.టి.రమణ్, బోయ శేఖర్, బాబా ఫకృద్దీన్, తిమ్మప్ప, హమాలీ గోపాల్, హుసేన్‌ఫీర దేవదాస్, కాయల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నేత కత్రిమల ప్రభాకర్‌చౌదరీ

## ఆర్డిటితోనే జిల్లాలో క్రీడాకారులకు గుర్తింపు - వర్ల శంకర్

అనంతపురం సిటీ, జూన్ 22 ప్రభాతవార్త

జిల్లాలో క్రీడాకారులకు గుర్తింపు లభించిందని పంచాయితీ కార్యదర్శిల రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ పేర్కొన్నారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ పునరుద్ధరణ చేయాలంటూ క్రీడాకారులతో కలిసి తల్లిదండ్రులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఫెర్రర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో క్రికెటర్ల పేరెంట్స్ తరుపున పంచాయితీ కార్యదర్శిల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వర్ల శంకర్ మాట్లాడుతూ.. జిల్లాలో గత 55 ఏళ్లుగా ఆర్డిటి సంస్థ బడుగు బలహీన వర్గాలకు విద్య, వైద్యం, క్రీడా రంగాలలో సహాయంగా నిలుస్తోందన్నారు. ప్రధానంగా ఆర్డిటి స్టేడియం నిర్మాణంతోపాటు ఆర్డిటి క్రీడా గ్రామం ఏర్పాటు చేయడం ద్వారా అనేక మంది పేద క్రీడాకారులకు గుర్తింపును తీసుకొచ్చి అంత ర్జాతీయ స్థాయిలో నేడు నిలిచేందుకు దోహద పడ్డారన్నారు. ప్రతి ఒక్కరు ఆర్డిటికి అండగా నిలుద్దామని పిలుపునిచ్చా రు. కార్యక్రమంలో క్రికెటర్ల పేరెంట్స్ రామాంజి, సాకే మల్లికార్జున, దాసరి నాగార్జున, ముత్యాలు, శేఖర్, కుళ్లాయి, కృష్ణారెడ్డి, శ్రీరామ్, శీన, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



ఫెర్రర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న క్రీడాకారుల తల్లిదండ్రులు

## క్రీడల్లో యువతను ప్రోత్సహించేందుకు ఎన్డీఏ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది: మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం, జూన్ 22 ప్రభాతవార్త

ధర్మవరం నియోజకవర్గం గొట్లూరు గ్రామనికి చెందిన జన్నే.గోపి చందన రాయలసీమ జోన్ అండర్ 15కి క్రికెట్ జట్టుకు ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉందని. తన ప్రతిభతో రాయలసీమ ప్రాంతానికి చందన గర్వకారణంగా నిలిచిందని మంత్రి సత్య కుమార్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం సాయ ంత్రం ధర్మవరం ఎన్డీయే కార్యాలయంలో మంత్రి సత్య కుమార్ యాదవ్ ని కలిసిన గోపి చందనను, కోచ్ రాజశేఖర్‌ను మంత్రి అభినందించారు.

భవిష్య త్తులో ఆమెకు ఎలాంటి సహాయం కావాల్సి నా అందించేందుకు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. క్రీడల్లో యువతను ప్రోత్స హించేందుకు మా కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వారికి తెలియజేశారు.



క్రీడాకారిణి ని అభినందిస్తున్న మంత్రి సత్య కుమార్ యాదవ్

## సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్టు చేసిన వ్యక్తి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న సిఐ శివగంగాధర్‌రెడ్డి

తాడిపత్రిటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వ్యాఖ్యలు పోస్టు చేసిన తాడిపత్రి మండలం సజ్జలదిన్నె గ్రామానికి చెందిన దూదేకుల దస్తగిరిని అరెస్ట్ చేసినట్లు రూరల్ సిఐ శివగంగాధర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక పోలీసుస్టేషన్‌లో సిఐ వివరాలు వెల్లడించారు. రాజకీయ వర్గాలను రెచ్చగొట్టి విభేదాలు సృష్టించాలనే కుట్రతో దూదేకుల దస్తగిరి తన ఫేస్ బుక్ ఖాతాలో 2029లో వైసిపి అధికారంలోకి వస్తే రప్పా రప్పా నరకుతాము అనే శీర్షికతో ఒక వీడియోను తయారుచేసి ఈ నెల 20వతేదీన సోషల్ మీడియాలో షేర్ చేశాడన్నారు. ఈ వీడియో రెండు పార్టీల మధ్య కార్యకర్తలని రెచ్చగొట్టి, గ్రామంలో రాజకీయ విభేదాలు తలెత్తేలా చేసిందన్నారు. గ్రామంలో రాజకీయ విభేదాలకు కారణమైన సోషల్ మీడియాలో వీడియో పోస్ట్‌పై జగటి బాలసుబ్బయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దూదేకుల దస్తగిరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ తెలిపారు.

## బిజెపిలో పలువురు ముస్లిం యువకులు చేరిక



బిజెపిలో చేరిన వారితో నాయకులు

తాడిపత్రిటౌన్, జూన్ 22 ప్రభాతవార్త

తాడిపత్రి మండలానికి చెందిన దాదాపు 14 మంది ముస్లిం యువకులు ఆదివారం బిజెపిలోకి చేరారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశ రక్షణ, ప్రజా సేవ బిజెపి పార్టీ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. ప్రతి బిజెపి కార్యకర్త ప్రజా సమస్యలు గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేయాలని సూచించారు. బిజెపి విశ్వ మానవ అభివృద్ధికి ముఖ్యంగా మైనార్టీ సంక్షేమానికి చేసిన, చేస్తున్న కృషిని ముస్లిం సమాజానికి వివరంగా తెలియచేయాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంకాల్‌రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పి.వి.ప్రతాప్‌రెడ్డి, బిజెపి నాయకులు ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర మోసగాడు అరెస్టు

### పలు రాష్ట్రాలలో 47 కేసులు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి

పుట్టపర్తి టౌన్, జూన్ 22, ప్రభాతవార్తఅంతర్ రాష్ట్ర ఘరానా మోసగాడు పలు రాష్ట్రాలలో 47 కేసులు కలిగిన ముద్దాయి మొరం శెట్టి పాండు ను అరెస్టు చేసినట్లు పుట్టపర్తి డిఎస్పి విజయ్ కుమార్ తెలిపారు. ఆదివారం డీఎస్పీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడు తూ ఇటీవల కొత్త చెరువులోని ధర్మవరం రహదారిలో స్థల వివాదం గొడవ జరిగిన సంఘటనలో ఇప్పటికే 11మంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన సూత్రధారి దాల్ మిల్ సూరి సోదరుడు మొరం శెట్టి పాండు ను ఈరోజు కొత్తచెరువు సీఐ మారుతి శంకర్ తన సిబ్బందితో కర్ణాటకలో వైట్ ఫీల్డ్ లో తలదాచుకున్న ముద్దాయిని అరెస్టు చేయడం జరిగిందన్నారు. పలు ఆర్థిక నేరాలకు పాల్పడుతూ వివిధ కేసుల్లో జైలు శిక్ష అనుభవించిన పాండు దాల్ మిల్ సూరి భార్య మరో 40 మంది తన అనుచరులతో తన స్థలంలో సుశీలమ్మ కంచ వేస్తుండగా మారణా యుధాలు దాడి చేశారన్నారు. సుశీలమ్మ కుమారుడు సాగర్ రెడ్డి తో పాటు కూలీలు కలిపి మొత్తం తొమ్మిది మందిపై ఈ దాడి జరిగిందన్నారు. వారం తా తీవ్ర గాయాల పాలయ్యారన్నారు. ముద్దాయి పై తొమ్మిది రాష్ట్రాలలో 47 కేసులు ఉన్నాయన్నారు. ఇంకా కేసులో మిగిలిన ముద్దాయిలను త్వరలో అరెస్టు చేస్తామని డిఎస్పి తెలిపారు. ఈ కేసుల్లో ముద్దాయిలను అరెస్టు చేయడంతో పాటు సిఐ మరియు వారి సిబ్బందిని అభినంది స్తున్నామన్నారు. పాండు ను కోర్టులో హాజరు పరుస్తామన్నారు.

## ఇంటి నుండి వెళ్లిపోయిన అబ్బాయిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 22 ప్రభాతవార్త

10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ అయిన యనమల ప్రసాద్‌ను తల్లిదండ్రులు మందలించడంతో శనివారం ఇంటి నుండి వెళ్లిపోయాడని 3వ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని త్రీ టౌన్ సిఐ శాంతిలాల్ ఆధ్వర్యంలో సిబ్బందితో గాలింపు చర్యలు చేపట్టారు. ఆదివారం అబ్బాయి ఆచూకీ తెలుసుకొని తల్లిదండ్రులకు అప్పగించారు. దీంతో అబ్బాయి తల్లిదండ్రులు సిఐ శాంతిలాల్ తో పాటు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియచేశారు.



అబ్బాయిని అప్పగించిన దృశ్యం

## నేడు కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 22 ప్రభాతవార్త

సోమవారం అనంతపురం కలెక్టరేట్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో ఉదయం 9 గంటల నుండి మధ్యా హ్నం 1 గంట వరకు నిర్వహించడం జరుగు తుందని, ఈ కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందచే యా లన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు. అర్జీ ఇచ్చేటప్పుడు దానిని కరెక్ట్‌గా పూరిం చాలన్నారు. రిపీటెడ్ అర్జీదారులు పాత రసీదును తీసుకురావా లన్నారు. జిల్లా ప్రజలు పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్